స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 122 : : హైదరాబాద్, శుక్రవారము 12 - 5 - 1961 4 పేజీలు 7 నయాపైసలు

DEPT. OF INFORMATION AND PUBLICITY GOVT. OF ANDHRA PRADESH

కొండఅంచు కూలి 50 మంది మృతి

కౌలాలంపూర్, మే 11

ఇక్కడికి 180 మైళ్ళ దూరమునగల వేసవి విశ్రాంతి కేంద్రం కేమరాన్ హాయిలాండ్సు వద్ద ఒక కొండ అంచు కూలిపడినందున 50 మంది చనిపోయారు. సహాయతా చర్యల నిమిత్తం 600 మంది దివారాత్రాలూ ప్రమాద ప్రాంతంలో పని చేస్తున్నారు.

మాస్టర్ తారాసింగ్ ఘోరశపథం

పంజాబీ సూబా నిర్మాణంకోసం

న్యూఢిల్లీ, మే 11

పంజాబీ సూబా మంజూరు చేయట్లయితే తానురాజకీయాల నుండి విరమించి కావాలంటే దేశాన్ని కూడా విడిచిపెట్టి పోతానని మిస్టర్ తారాసింగ్ నేడు ప్రకటించారు. తననమ్మక పోవడం వలన ప్రభుత్వం పంజాబీ రాష్ట్రాన్ని యేర్పాటు చేయడం లేదన్న వదంతిని ప్రస్తావించి తారాసింగ్ పై శపథము చేశారు. నెహ్రూతో మాట్లాడిన ఫతేసింగ్ ప్రభృతులు తారాసింగ్ వంటి బాధ్యతా రహితుని చేతులలో పంజాబీ రాష్ట్రాన్ని ఉంచదలచడం లేదని నెహ్రూఅన్నట్లు చెప్పారట.

స్వీయసంస్కృతి స్థిరుడై విశ్వజనీనుడైన ఆధునాతనమహర్షి

స్వాతంత్ర్యమునకన్నా పరస్పర సహకారం ముఖ్యం

ఈ విషయాన్ని గుర్తించినందుకే టాగూర్ సమస్త మానవైక్యత నాకాంక్షించాడని ప్రొఫెసర్ కబీర్ ఉద్ఘాటన

హైదరాబాద్, మే 11

విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాలందు సాధించబడిన విషయాల నెదుర్కొంటూ జీవిస్తూ, అభివృద్ధి చెందుటకు ప్రజలు, దేశాలు స్వాతంత్ర్యము పొందుటకన్నా పరస్పరము సహకారము కలిగి యుండుట ముఖ్యమని టాగూర్ గుర్తించుటకు కారణము ఆయన సమస్త మానవులను ఐక్యం చేయాలనే భావన కలిగి యుండుటేనని నేడిచట "రవీంద్ర భారతి" ప్రారంభోత్సవమున కధ్యక్షత వహించిన కేంద్ర శాస్త్రీయ పరిశోధన, సాంస్కృతిక కార్యకలాపాల మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ అన్నారు.

రవీంద్రనాథ్ టాగూర్ శత జయంత్యుత్సవాలను పురస్కరించుకొని నేడు ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌చే ప్రారంభోత్సవము జరుపబడిన "రవీంద్ర భారతి" ఓపెన్ ఏర్ థియేటర్‌ను రు. 16లక్షల వ్యయంతో నిర్మించారు. "తూర్పు దేశాల పురాతన ఆచారాలలో జన్మించి, పురాతన, మధ్యకాలపు భారతీయ సంస్కృతులను ఆకళింపు చేసుకున్న రవీంద్రుడు పశ్చిమదేశాలచే ప్రకటింపబడిన విషయాలను కూడ అంగీకరించిన నవీన యుగపు వ్యక్తి" అని కబీర్ చెప్పారు.

చరిత్రలోని ఒక గొప్ప సాహిత్య వేత్తగా ప్రపంచం రవీంద్రనాథ్ టాగూర్‌ను గౌరవించుట సమంజసమే. ఆయన 1000 పద్యములు, 2 వేల పాటలే కాక పెక్కు చిన్న కథలు, నవలలు, నాటకములు, వ్యాసములు వివిధాంశములపై రచించారు. భావ కవిత, పాటల రచనలో రవీంద్రునకు సాటివచ్చువారు అరుదు. వారిని మించువారి ప్రశ్నే లేదు. చిన్న కథల రచనలో ఆయన మొదటి ముగ్గురి, నలుగురిలోనొకడు. నవల, నాటక రచయితగా టాగూర్ సాహిత్య రంగంలో గొప్ప కీర్తి వార్జించారు. సాహిత్య విమర్శన చేయుటలో తన రచనలకు భిన్నంగా యుండువారి రచనలను బాగా పరిశీలించి సానుభూతి చూపేవాడు" అని కబీర్ తెల్పారు.

టాగూర్ చేసిన వివిధ రచనలు ఆశ్చర్యాన్ని గొల్పుతాయి. కాని సాహిత్యం అతని శక్తులను తగ్గించలేక పోయేది. ఆయన గొప్ప కోవకు చెందిన సంగీత ప్రవీణుడు. పాటలను రచించుటేకాక వాటికి సంగీతంకూడ కూర్చేవాడు. ప్రాక్పశ్చిమ సంగీతములు మేళవించిన సంగీతము టాగూర్ది. దాదాపు 70 సంవత్సరాల వయస్సులో నున్నపుడు టాగూర్ చిత్ర రచనకు పూనుకొని 10 సంవత్సరాలలో 8 వేల మేరకు చిత్రాలను చిత్రీకరించారు. ఆయన చిత్రాలు చాలామంది పొగడ్తల నందివవి. కొంద రాయనను భారతదేశ సృజనాత్మగా చిత్రకారుడుగా వర్ణించారు. గొప్ప కళాకారుడైన టాగూర్ మత, రాజకీయ, సాంఘిక, విద్యా విషయములందు కూడ అమిత శ్రద్ధచూపాడు. భారతదేశంలోనే కాక ప్రపంచమంతట నైతిక విలువలు పెరుగాలని, ఆర్థిక పునర్నిర్మాణం జరుగాలని ఆయన కాంక్షించారు. అందుకై కృషి చేశారు. ఆయన యేవిషయం చెప్పినా ఆచరించి చూపేవాడు. శాంతి నికేతన స్థాపనచే రవీంద్రుడు వ్యక్తపరచిన విద్యా విషయక అభిప్రాయాలు భారతదేశములో నవీన విద్యావంతులను ప్రభావితం చేయుచున్నవి. గ్రామీణులు సహకారంతో, తమకుతామే సహాయం చేసుకుంటూ గ్రామాల ఆర్థిక, సాంఘిక, రాజకీయ పునర్నిర్మాణము చేయాలని రవీంద్రుడు చూపినదారి ప్రస్తుతం జాతి పునర్నిర్మాణమునకు సాగించుచున్న కార్యక్రమాలకు యెంతో దోహదకారిగా యుందని ప్రొఫెసర్ కబీర్ అన్నారు.

ఆఫ్రికా రాజ్యాల మధ్య సహకారం

శిఖరాగ్ర సమావేశ నిర్ణయాలు

మొనోవియా, మే 11

ఆఫ్రికా రాజ్యాల మధ్య మిత్రత్వ సంబంధాల పరిపోషణకు అయిదు సూత్రాలను ఇక్కడ సమావేశమవుతున్న ఆఫ్రికా రాజ్యాల శిఖరాగ్ర సమావేశం ప్రతిపాదించినది. ఈ ఐదు సూత్రాలు కాక ఆర్థిక సహకార సాధనకు నిర్మాణాత్మకమైన ప్రతిపాదనలుచేయ ఒక కమిటిని ఏర్పరచుటకు నిర్ణయం గూడ తీసుకోబడినది. శాస్త్రీయ సాంకేతిక సాంస్కృతిక రంగాలలో గూడ ఈ దేశాల మధ్య సహకారం సాధింపబడగలదు

11 సంవత్సరాలకే లోవర్ గ్రేడు టైపు పరీక్షపూర్తి

హైదరాబాద్, మే 11

రివతరగతిలో చదువుచున్న 11 సంవత్సరాల విద్యార్థి టి. నగేష్‌బాబు హైదరాబాద్ కేంద్రంనుండి ఇంగ్లీషు టైపు రైటింగ్ లోవర్ గ్రేడ్ పరీక్షలో మొదటి పర్యాయమే ఉత్తీర్ణుడయ్యాడు ఇంత చిన్నవయస్సులో యీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి నగేష్ దేశములో ప్రప్రథముడనిపించుకున్నారు. పిల్లవానికి బంగారు పతకము నియ్యాలని హైదరాబాద్ టైప్ రైటింగ్ సంస్థలసంఘము యీ మధ్యే నిర్ణయించింది.

96 గురుకుల శాసన సభ్యులు ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పిస్తూ పిల్లవాని ఉన్నతవిద్యకు ఉచిత వేతనాలివ్వాలనిఅభ్యర్థించారు. నగేష్ టైప్ రైటింగ్ హైయ్యర్ గ్రేడ్ పరీక్ష కూడా యిచ్చాడు. టైప్ రైటర్ నూ గూర్చిన సాంకేతిక విషయాలు కూడా అతనికి బాగాతెలుసు.

లావోస్‌పై జెనివా సమావేశం

యు. ఎస్. పాల్గొన దలుస్తున్నదని వివరణ

వాషింగ్టన్, మే 11

లావోస్‌లో సమర్థవంతంగా యుద్ధ విరమణ జరిగినటుల ధ్రువపడినచో జెనివాలో ఈ నెల 12న లావోస్‌పై ప్రారంభమయ్యే ప్రధానులుగురాజ్యాల సమావేశంలో పాల్గొనడానికి యునైటెడ్ స్టేట్సు సిద్ధంగా ఉన్నదని యు. ఎస్. స్టేట్ డిపార్టుమెంటు ప్రతినిధి ఒకరు తెలిపారు

బోటు ప్రమాదంలో ముగ్గురి మృతి

డక్కా, మే 11

తూర్పు పాకిస్తాన్‌లో సంభవించిన తుఫాను సందర్భంగా చాంద్‌పూర్ వద్ద బోటు ప్రమాదానికి లోనయి ముగ్గురు మరణించారు.

మలయా ఇండోనీషియాలు

లావోస్‌పై జరిగే జెనివా సమావేశంలో పాల్గొననివ్వాలని సూచన

హాంగ్‌కాంగ్, మే 11

జెనివాలో రేపుప్రారంభంకానున్న పన్నాలుగు రాజ్యాల సమావేశంలో లావోస్ సంక్షేమంపట్ల ఆసక్తిగల ఆగ్నేయ ఆసియా రాజ్యాల పాల్గొనవివ్వాలని థాయిలాండ్ సూచించినది.

థాయిలాండ్ విదేశాంగమంత్రి ఈప్రకటనచేస్తూ లావోస్‌లోని పరిణామాలపట్ల మలయా ఇండోనీషియాలు ఆసక్తి కలిగిఉన్నాయని తెలిపారు.

ఖండారుపల్లికాల్వ ప్రారంభం

39వేలఎకరాలకు నీటిసౌలభ్యం

పేరేచర్ల, మే 11

గుంటూరు తాలూకాలోని 28గ్రామాలలో 39 వేల ఎకరాలను సాగుచేసే నాగార్జునసాగర్ కుడి కాల్వకు సంబంధించిన ఖండారుపల్లి కాలువకు గుంటూరుకుకి మైళ్ళదూరంలోని పేరేచర్లవద్ద సర్కార్ జిల్లాల భారత సేవక్ సమాజ్ కన్వీనరు శ్రీ కాకాని వేంకటరత్నం నిన్న ఉదయం ప్రారంభోత్సవం జరిపారు. ఈ కాల్వ పొడవు 8 మైళ్ల 5ఫర్లాంగులు

భారతసేవకసమాజంతోడ్పాటుతో 4న్నర లక్షల ఖర్చుతో 5మైళ్ళ కాల్వను త్రవ్వుతారు. ఈకాలువ మెయిన్ కాల్వకు 24మైళ్ళదూరంలో వుంది. మెయిన్ కాల్వనుండి యీ కాల్వలో 890 క్యూసెక్కులనీరు ప్రవహిస్తుంది. ఈ కాల్వ వెడల్పు 8అ. లోతు 5 1/2అ. ఈ కాల్వ క్రింద సాగయ్యేదానిలో 8వంతుకు మాగాణి పంట, 2వంతులు మెట్టపంటలు పండుతాయి.

సభకు శ్రీ పేట బాపయ్య అధ్యక్షత వహించారు. నకరకల్లు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ బి. గోపాలకృష్ణమూర్తి నివేదికసమర్పిస్తూ నవీన వ్యవసాయపద్ధతులను ఆచరించడంలో ప్రసిద్ధికెక్కిన పశ్చిమ కృష్ణాప్రాంతం యీకాల్వకు దేవుడగా వుండడంవల్ల యితరప్రాంతాల్లోకన్నా యిక్కడ సత్వరఫలితాలు కలుగగలవని ఆశిస్తున్నామన్నారు.

శ్రీ వెంకటరత్నం మాట్లాడుతూ యీకాల్వప్రత్వకానికి పరిసరగ్రామాల సహకారాన్ని అభ్యర్థించారు కాల్వ త్రవ్వుతారా అనే అపనమ్మకం గ్రామంలోవుంది. కాని యీవిషయంలో నిరాశకు తావులేదన్నారు. ఆహారధాన్యాలను అధికోత్పత్తిచేసి దేశకల్యాణానికి తోడ్పడవలసిందిగా కోరారు.

శ్రీయుతులు రేపాల బుచ్చిరామయ్య, శెట్టి భారత్ సేవక్ సమాజ్ జోనల్ ఆర్గనైజరు జి. హనుమంతరావు మాట్లాడారు. సమాజ సాంఘిక సేవా సంఘం కార్యదర్శి శ్రీ నాగుల పల్లి భాస్కరరావుస్వాగతంచెప్పారు. ఏనుగంట వెంకటనారాయణ వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

20 వేలతో మునుపల్లి నీటిసరఫరా పథకం

(మావిలేఖరి)

నిజామాబాదు, మే 11

ఆర్మూరు తాలూకా మునుపల్లి గ్రామములో రూ. 20 వేలతో నీటి సరఫరా పథకము అమలులోనికి వచ్చినది. ఈ డబ్బు గ్రామ ప్రజలచే రూ. 10 వేలు జిల్లాపరిషత్తుచే రూ. 10వేలు భరించబడుతున్నది. పి. డబ్ల్యు. డి. రోడ్డునుండి గ్రామమువరకు మొరము రోడ్డు వేయబడినది. ఇక్కడి సహకార సంఘం తగు లాభముతో నడుచుచున్నది. ఒక గోదాము కట్టడానికి ప్రభుత్వముచే 10 వేలు మంజూరి లభించింది. ఈ గ్రామములో విద్యుద్దీపములు కలవు. యువకుడయిన సర్‌పంచ్ శ్రీ అన్నారావు ఆధ్వర్యములో ఊరుఅభివృద్ధి పొందుతున్నది. గ్రామ ప్రముఖుడయిన శ్రీ అంబాదాస్ రావు తాలూకాలో గ్రామమును ఆదర్శముగా చేయుటకు పూనుకొన్నారు.

కాంగో పార్లమెంటును సమావేశపరచ నిర్ణయం

కసావుబు అంగీకరించినటుల వార్త

న్యూయార్క్, మే 11

కాంగో పార్లమెంటును సమావేశ పరచడానికి కాంగో అధ్యక్షుడు జోసఫ్ కసవుబు అంగీకరించగలడని పార్లమెంటు సభ్యులకు సమితి సైన్యపు రక్షణను కోరగలడని తెలుస్తున్నది.

శాక్సిల్ హాట్ విల్లిలో సమావేశమవుతున్న కాంగో నాయకులు పార్లమెంటును సమావేశ పరచే విషయమై ఒకనిర్ణయానికి వచ్చారని తెలుస్తున్నది.

సి. వి. నరసింహం తదితర సమితి అధికారులకు ప్రెసిడెంట్ కాసవుబు అతని విదేశాంగమంత్రి బొంబాతో సమితితో పూర్తిగా సహకరించగలమని వాగ్దానము చేశారట.

స్టేన్లివిల్లి రాష్ట్రి లుమంబా అనుకూల ప్రధాని అంటోని గిజెంగా వైఖరి శాక్సిల్ హాట్ విల్లిలో తీసుకొన్న నిర్ణయాలపై ఎలా ఉన్నది ఇంకా తెలియరాలేదు మటాడిరేవును సమితి వర్గాలకు అప్పగించే విషయం గూడా ఇంకా తేలలేదు మోయిసె ఛోంబె అరెస్టు అనంతరము క్రమంగా కటాంగాలో పరిస్థితి విషమిస్తున్నదని వార్తలు అందుతున్నాయి. సమితి కార్యదర్శి ప్రత్యేక ప్రతినిధి శ్రీ రాజేశ్వందయాళ్ విషయమై కాంగో అధ్యక్షులు కాసవుబు విధానములో ఏమైనా మార్పు వచ్చినదీ లేనిదీ ఇంకా స్పష్టము కాలేదు.

పాకిస్తాన్ ప్రయాణీకుల నౌక

బొంబాయి, మే 11

పాకిస్తాన్ ప్రయాణీకుల నౌక "పమ్స్" యొక్క ఇంజను గదిలో కప్పుటుకున్నదని బదే ఇది రెండు గంటలలోగా అదుపులోనికి తేబడినదని తెలుస్తున్నది.

ఈ నౌకలో 12 వందల ప్రయాణీకులు గలరు.

గురుదేవుని భారతీయాత్మను వివరిస్తూ డా॥ రాధాకృష్ణ అభిభాషణ

'రవీంద్ర భారతి' ప్రారంభోత్సవం

భారతీయ ప్రత్యేకతయైన భిన్నత్వంలోని ఏకత్వ వైఖరియే ప్రపంచాన్ని రక్షించగలదని ఉద్బోధ

"గురుదేవుడు రవీంద్రనాథ టాగూర్ బెంగాల్‌లో జన్మించినప్పటికీ ఆ తత్వవేత్త స్ఫూర్తి అంతా భారతీయమనీ ఆయన బోధ విశ్వజనీనమనీ యీనాడు విశ్వవ్యాప్తంగా జరుపబడుచున్న టాగూర్ జయంత్యుత్సవాలే తార్కాణం. రవీంద్రమహర్షి వ్రేళ్ళు దన్నిన దిచ్చట, అయితే ఆయన వ్యాపించినది విశ్వమంతట. భూమి నుండి విడివడినంతమాత్రాన వృక్షానికి స్వేచ్ఛ లభించదు. అసలు వ్రేళ్ళనుండే సంబంధం పోగొట్టుకుంటే జరుగగల పని ఉండదు. అందువలన సుదృఢంగా వ్రేళ్ళుదన్నినిలిచి ఆకాశమంతెత్తువ్యాప్తి కాంచాలి ఇదీ రవీంద్రుని విశ్వాసం" అని ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ నేడన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జరుపుతున్న రవీంద్రి శత జయంత్యుత్సవాలకు నేడు ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ ప్రారంభోత్సవము జరిపారు. ఈ సందర్భంగా ఆయన నేషనల్ థియేటర్ "రవీంద్ర భారతి" ని ప్రారంభించారు.

మన ధర్మానికీ మనసంస్కృతికీ కట్టుబడికుండి మనం విశ్వవ్యాప్తంకావాలి" అని డా॥ రాధాకృష్ణ యీ సందర్భంగా ఉద్బోధించారు.

యావత్ప్రపంచంలో సర్వేసర్వత్రా సమ్మిశ్రితంగా కనిపించే సుఖ దుఃఖాలూ, విచారానందాలూ, జనన మరణాలూ, శౌర్యధైర్యాలూ తన రచనలలో పొందుపరచిన వ్యక్తి కావున రవీంద్రుని ప్రవచనాలు విశ్వజనీనం కాగలిగాయని డా॥ రాధాకృష్ణ అన్నారు. కేవలం తాను జన్మించిన భూమికదా అని రవీంద్రుడు భారతదేశాన్ని ప్రేమించలేదు. భారతమాత కనిన మహామహులఆత్మోద్దీప్తి వలన లభించిన సజీవ భావుకత మూలముగా ప్రేమించాడు. బుద్ధుడు, గాంధి మున్నగుమహాపురుషులున్నారు. టాగూర్ స్వయంగా మహర్షి, వారు మనకు స్ఫూర్తిప్రదులవుతున్నారు అని డా॥ రాధాకృష్ణ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

ఎటువంటి వారిని ఆరాధిస్తారన్న అంశంమీద దేశ ప్రజల శీలం వెల్లడి అవుతుంది. భారతీయులు మహర్షుల్ని ఆధ్యాత్మిక వేత్తల్ని ఆరాధించారు. అంతేకాని రాజకీయవాదులు, పారిశ్రామికవేత్తలు, సైనికవీరులు వారికి ఆరాధ్యులు కారు. వీరంతా మన భవిష్యత్తుకు సంబంధించినంత వరకు ఆశాజీవులుగా మనం బ్రతికేందుకు తోడ్పడుతారు అని డా॥ రాధాకృష్ణ అన్నారు.

భారతీయ సంస్కృతికఆధ్యాత్మిక, విశ్వజనీనత రవీంద్రుని మనస్సును ఆకృష్టం చేశాయి. కాని భారతీయులు భారత సంస్కృతి ప్రాథమికాంశాలను విస్మరించారు. ఆచార సంప్రదాయాలూ- మూఢ విశ్వాసాలకు లోనయ్యారు. మానవుని పతనానికి కారణమయే అయోమయస్థితికి చేరారు. ఇందువల్ల భారతదేశం దాస్యశృంఖలాబద్ధమైంది. ఇతర దేశాల్లో కూడా విశ్వైక్యతను ప్రబోధించిన వారున్నారు కాని వారి ప్రబోధం పరిమితంగా ఉంది. టాగూర్ జన్మించిన దినాల్లో ప్రపంచములోని అనేక ప్రదేశాల నుండి రాజకీయ సాంఘిక మత విషయక ప్రభావాలు అనేకము మన దేశానికి ప్రసరించాయి. వాటినన్నిటినీ జీర్ణించుకొని ప్రతివారికి వారి వారి దృక్పథాలను పెంపొందించుకొనే అవకాశము భారత దేశము ఇచ్చింది ఇతరులపైతన జీవన పద్ధతిని రుద్దేతత్వము ఇండియాకు ఎన్నడూలేదు అని ఉపరాష్ట్రపతి వివరించారు.

భిన్నత్వములోని ఏకత్వమే భారతదేశపు ప్రత్యేకత. ఈనాడు సత్యరక్షణకు మానవజాతి మనుగడకు కావలసినది యీ భిన్నత్వములోని ఏకత్వమే" అని రాధాకృష్ణ ప్రకటించారు.

ఈ స్ఫూర్తిని గ్రహిస్తే అన్ని విభేదాలు నశిస్తాయి. చైనా, ఇండియా, అమెరికా, రష్యాల సమస్యలేచైనా సరే మన భవిష్యత్తు పరస్పరాధారితమని తెలియాలి. ఈ సత్యాన్నే టాగూర్ స్పష్టము చేశాడు అని ఆయన అన్నారు.

మానవజాతి అంతా ఒకే కుటుంబంగా గూపొందుతున్న యుగములో మనమున్నాం. ఏకకుటుంబం వారైనా అందరూ ఒకే కిరున ఆలోచించరు. అంత మాత్రాన వారి కుదురు ఒకటి కాకపోదు. ఈ విషయము గ్రహిస్తేనే మానవజాతి రక్షింపబడుతుందని శ్రీ రాధాకృష్ణ పేర్కొన్నారు. భారతజాతి స్వాతంత్ర్యము పొందడానికి పడినపాట్లన్నీ వివరించి ఒక మహాభారతము వ్రాయ

(వివరణ చూడుడు.)

జెనీవా సమావేశం పట్లమీనన్ ఆశాభావం

భారత ప్రతినిధి వర్గనాయకుడుగా ఢిల్లీ నుండి బయలుదేరుతూ రక్షణ మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 11

జెనీవా సమావేశపు భవిష్యత్తు ఆశాజనకంగానే ఉన్నదని యీవేళ భారత రక్షణమంత్రి శ్రీ వి.కె. కృష్ణమీనన్ విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు. నేడాయన జెనీవా సమావేశానికి భారత ప్రతినిధివర్గ నాయకుడుగా బొంబాయిమీదుగా జెనీవాకు బయలుదేరారు.

లావోస్‌లో ప్రస్తుత మేర్పడిన పరిస్థితిని పరిష్కరించడానికే జెనీవా సమావేశ మేర్పాటయిందని శ్రీ మీనన్ అన్నారు. సహజమయినతటస్థ లావోస్ నిర్మాణమే సమస్యా పరిష్కార మార్గమని భారతదేశం భావిస్తున్నది. ఈ విషయంలో అమెరికా, బ్రిటన్, రష్యాల మధ్య ఏక ప్రాతిపదిక ఏర్పడింది. జెనీవా ఒప్పందంలో భాగమే తటస్థ లావోస్ నిర్మాణం. అది అమలుకు రావాలి అని శ్రీ కృష్ణమీనన్ అన్నారు.

ఒకప్రశ్నకుజవాబిస్తూ శ్రీ మీనన్ జెనీవా సమావేశం ప్రారంభమయ్యేలోగా లావోస్ పరిశీలకసంఘం యుద్ధ విరమణ అమలును గురించి తెలుపాలన్నారు. యుద్ధ విరమణ జరిగినట్లే రష్యన్‌లు చెబుతున్నారు. రేపు సాయంత్రమే జెనీవా సమావేశం ప్రారంభం కానున్నందున లావోస్ పరిశీలక సంఘం నివేదిక ఈ రాత్రికో రేపో ప్రకటింపబడాలని శ్రీ మీనన్ ప్రస్తావించారు. లావోస్‌లో ఆస్ట్రేలియా పద్ధతి తటస్థ స్థాయి కాకుండా లావోస్‌పద్ధతి తటస్థస్థాయియే ఉండాలని ఆయన ఆశించారు.

జెనీవా సమావేశానికి హాజరయ్యే ప్రతినిధివర్గాల్ని గురించిన ప్రశ్నలకు జవాబిస్తూ ఈ సమావేశ ప్రతిపాదకుడు కాంబోడియా అధిపతి నరోదం సిహనౌక్ జెనీవాకు రాగల సూచనలే ఉన్నాయని లావోస్ నుండి మూడు ప్రతినిధి వర్గాలు పంపబడుతున్నప్పటికీ యిప్పటికయినా విభేదాలు పరిష్కరించుకొనే అవకాశం ఉందని అన్నారు.

పాలం విమానాశ్రయంలో శ్రీ మీనన్‌కు న్యాయమంత్రి శ్రీ ఎ. కె. సేన్, రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కె. రఘురామయ్య, రక్షణకార్యదర్శి శ్రీ పుల్లారెడ్డి, సైనికనౌకాదళ విమానదళాధిపతుల యితర అధికారులు వీడ్కోలిచ్చారు.

లావోస్ ప్రతినిధివర్గం

వియంటైన్, మే 11: లావోస్‌లో యుద్ధవిరమణ అమలుపరచ బడినట్లు పరిశీలక సంఘం ప్రకటించిన విమ్మట మాత్రమే దక్షిణపక్ష లావోస్ ప్రభుత్వం తరపున రక్షణ మంత్రి జనరల్ ఫౌమినోసవాన్ నాయకత్వాన ఏడుగురుగల ప్రతినిధివర్గం జెనీవాకు బయలుదేరుతుందని నేడు ప్రకటింపబడింది. గతరాత్రి రాజు సావంగ్ వతానా అధ్యక్షతన మంత్రివర్గ అత్యవసర సమావేశం చర్చల అనంతరం యీప్రకటన వెల్వడింది. ఈ మంత్రివర్గ సమావేశములో విప్లవకారులు ఇంకా యుద్ధం సాగిస్తున్నట్లే ఫౌమినోసవాన్ తెలిపాడట.

నిన్న విప్లవ కేంద్రం థిలాంగ్ ఖువాంగ్‌కు వెళ్ళిన పరిశీలక సంఘాధ్యక్షుడు శ్రీ సమరసేన్ నేడు వియంటైన్ తిరిగివచ్చారు. తన ప్రయాణం విజయవంతమయిందనీ పాథెట్ లావో నాయకుడు ప్రిన్స్ సౌఫన్నా వాంగ్, తటస్థవాద ప్రధాని సౌవన్న ఫౌమాలతో తాను చర్చించాననీ వారు సహకరిస్తున్నారనీ శ్రీ సమరసేన్ అన్నారు.

జెనీవా సమావేశానికి హాజరయ్యే నిమిత్తం చైనా ప్రతినిధివర్గం, అమెరికా ప్రత్యేక ప్రతినిధి అవరిల్ హారిమన్‌లు నేడు జెనీవాకుచేరినట్లు వార్త వచ్చింది. అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ కొంతకాలం సమావేశంలో పాల్గొని వెళ్ళిపోయిన తర్వాత అమెరికా ప్రతినిధిగా వ్యవహరించడానికి హారిమన్ జెనీవా చేరారు.

వియన్‌టైన్‌వద్ద హత్య

తటస్థ వాద మాజీ ప్రధాని ప్రిన్స్ సౌవన్న ఫౌమా మేనల్లుడు మేజర్ థియాన్ ఎకాంగ్‌ను గత రాత్రి వియంటైన్ నగరం వెలుపల ఎవరో కాల్పులకు గురిచేసి చంపారు. ప్రభుత్వ రక్షణశాఖలో ప్లానింగ్ విభాగంలో అతడు పనిచేస్తున్నాడు. అతని శరీరంపై 18 బుల్లెట్ గాయాలున్నాయి.

రైల్వేలకు ఏటా 50 కోట్ల నష్టం

టికెట్లులేని ప్రయాణీకులవల్లనే ఏ కోట్లు ఆదాయంలోపిస్తున్నదని ఉప మంత్రి వివరణ

కోయంబత్తూరు, మే 11

టికెట్లు లేకుండా ప్రయాణం చేసే వారివల్ల, సామాన్ల దొంగతనాలు, లీకేజి మున్నగువాటి వల్ల భారత రైల్వేలకు ఏటా 10 కోట్లు నష్టం వస్తున్నట్లు కేంద్ర డిప్యూటీ రైల్వే మంత్రి శ్రీ ఎస్. వి రామస్వామి అన్నారు.

దక్షిణ రైల్వే టికెట్ చెకింగ్ సిబ్బంది, ఉలవకోట డివిజన్ రైల్వే సిబ్బందుల సంయుక్త సమావేశాన్ని నేడిక్కడ ప్రారంభిస్తూ శ్రీ రామస్వామి యీ విషయము వెల్లడించారు.

టికెట్లులేని ప్రయాణీకుల వల్ల ఏటా 6 కోట్లు నష్టము ఏర్పడుతున్నదట. ఈ నష్టము ఇంతకన్న ఎక్కువే ఉంటుందని తాను భావిస్తున్నానన్నారు. రైల్వే రవాణాలో జరిగిన దొంగతనాలు, సామగ్రిదెబ్బతిన్న సంఘటనల సందర్భముగా రైల్వేఅధికారులు 1959-60 లో 4 కోట్లు నష్టపరిహారముగా చెల్లించాల్సి వచ్చిందనీ ఈ నష్టపరిహారము చెల్లింపు 57-58 లో 876 కోట్లు ఉంది.

రైల్వేలకు నష్టము కలుగజేస్తున్న యీ అంశాలను తొలగించాల్సిందిగా శ్రీ రామస్వామి సిబ్బందిని కోరారు.

రైల్వే సిబ్బంది రైల్వే వేళల్ని సక్రమముగా నిర్వహిస్తూ రైళ్ళను నడిపేందుకు, సరుకుల నష్టాన్ని నిరోధించేందుకు శీఘ్రముగా కృషి చేయాలనీ కనీసము 90-85 శాతము మేర కైనా రైళ్ళు సరైన వేళలకు నడిచేట్లు శ్రద్ధ వహించాలనీ శ్రీ రామస్వామి కోరారు. జపాన్‌లో రైళ్ళు ఆలస్యంగా నడవడమే ఉండదనీ రవాణా మధ్యలో సరుకులు నష్టము కావడమూ ఉండదనీ ఆయన ఉదాహరించారు.

గత రెండు దినాలుగా వరుసగా తాను ప్రయాణము చేస్తున్న రైళ్ళు ఆలస్యంగానే నడుస్తున్నందుకు కేంద్ర రైల్వేల ఉపమంత్రి శ్రీ రామస్వామి తన విచారాన్ని వ్యక్తపరిచారు.

వివాహముల కొఱకు నూతన స్టాకు

స్వదేశీ విదేశీ ఉలెన్ సూటింగ్ (ట్వీడ్స్, గాబర్డైన్) లలో

గొప్ప స్టాకు వచ్చియున్నది.

పెండ్లికుమారుల సూట్‌కు

హైదరాబాద్‌లో ప్రముఖ కేంద్రమైన

ఆర్. పెంటోజి

దుకాణమునకు దయచేయండి

పత్తర్‌గట్టి రోడ్, హైదరాబాద్ (ఆం-ప్ర) ఫోన్: 4769.

A. A.

ఈస్థిరమైన తలనొప్పి

తాత్కాలికోప శమనమునకై వాడు మాత్రలవల్ల నిర్మూలనము కాదు.

కావున మీరు

ఏ నేత్ర పరీక్షకుని సలహానైన పొందుట అవసరము నేత్రపరీక్షకు కంటి అద్దముల ఎన్నికకు డాక్టర్ లుఖ్మాన్ (నేత్ర పరీక్షా కుశలురు) గారితో పగలు 3 గంటల నుండి రాత్రి 9 గం॥ వరకు సలహా పొందుడు.

జనతా ఆప్టీషియన్

నిజాంసాహెబ్ రోడ్, హైదరాబాద్.
ఫోన్ నెం: 5141.

స్త్రీలకై వర్దా యేర్పాటు కలదు. కండ్లజోడు కొనువారినుంచి ఫీజు తీసుకొనబడదు.

ఆహార మండల విధానం రద్దు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్ల సంఘ తీర్మానం

విజయవాడ, మే 11

ప్రస్తుతం అమలులోఉన్న ఆహార మండల విధానంవల్ల రవాణా సదుపాయాలు సరిగా లేక మిగులు రాష్ట్రాలలో ధరలు తగ్గి, పంటదారులకు మిల్లర్లకు సరుకులు విడుదల కాకపోవడం తరుగు రాష్ట్రాల్లో ధరలు పెరిగి ఇబ్బందులు పడటం జరుగుతున్నందున ఈ విధానమును రద్దు చేసి స్వేచ్ఛాపూర్వక రవాణాకు అనుమతించాలని ఆంధ్రప్రదేశ్ రైసు మిల్లర్ల సంఘం శ్రీ యేలేటి నారాయణమూర్తి అధ్యక్షతన సమావేశమై తీర్మానించింది.

కృష్ణాజిల్లా రైస్ అండ్ ఆయిల్ మిల్లర్ల సంఘం భవనంలో ఈ సభ జరిగింది.

అమ్మకం పన్ను విధింపు విషయములో ఈనెల 17న జరిగే సమావేశములో హైదరాబాదులో పాల్గొనేందుకు ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఆహార ధాన్యాలపై జ్యాంకలు ఆడలో ఇచ్చే పద్ధతిలో నిర్బంధాలపైనా వ్యాగన్ల కేటాయింపుపైనా చర్చలు జరిపేందుకు మరొక ఉపసంఘాన్ని ఎన్నుకున్నారు.

నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగినవి.

(వ్య. వి.)

పారిశ్రామికవస్తువుల ఉత్పత్తి

హైదరాబాద్, మే 11

రాష్ట్రంలో గత ఫిబ్రవరి నెలలో 266 మెట్రిక్ టన్నుల ఎముకల ఎరువులు, 828 మెట్రిక్ టన్నుల రసాయనిక ఎరువుల ఉత్పత్తి జరిగింది.

ఈనెలలో జరిగిన ఇతరవస్తువుల ఉత్పత్తి యీవిధంగా వుంది:-

1. నూలుదారం 14,19,000 కిలోగ్రాములు, 2. నూలు వస్త్రం 17,58,000 మీటర్లు, 3. జనపనార 2,830 మెట్రిక్ టన్నులు, 4. రేయాన్ దారం 76,000 కిలోగ్రాములు 5. రేయాన్ వస్త్రం 4,17,000 మీటర్లు 6. వెల్డింగ్ గ్యాసెస్ ఆక్సిజన్ 31,568 క్యూమీటర్లు డి అసిటైలెన్ 6,155 క్యూమీటర్లు, 8. గంజి 88 మెట్రిక్ టన్నులు. 9. అస్బెస్టాస్ సిమెంటు 2,758 మెట్రిక్ టన్నులు, 10. గాజు 172 మెట్రిక్ టన్నులు, 11. బొగ్గు 2,19,000 మెట్రిక్ టన్నులు. 12. కాగితం 2,406 మెట్రిక్ టన్నులు, 13. చక్కెర 28533 మెట్రిక్ టన్నులు 14. వనస్పతి 927 మెట్రిక్ టన్నులు, 15. ఉప్పు 6,000 మెట్రిక్ టన్నులు.

ఉత్తరప్రదేశ్ స్వాతంత్ర్యవీరుల పరిచయ గ్రంథం

సంకలనం చేయించడానికి పూనిక

అలహాబాద్, మే 11

ఉత్తరప్రదేశ్ స్వాతంత్ర్యవీరుల పరిచయగ్రంథాన్ని రాష్ట్రప్రభుత్వం సంకలనం చేయిస్తున్నది. పరిశ్రమలు సమాచారశాఖ ఉపమంత్రి రాఫ్ జాఫరి ఈసందర్భంగా యేర్పాటుచేయబడిన కమిటీకి చైర్మెన్, దీని మిగతా సభ్యులు మల్ఖాన్ సింగ్ నావల్ కిశోర్, శెండానింగ్, రాఘవేంద్ర ప్రతాప్ సింగ్ వీరంతా రాష్ట్ర శాసన సభ్యులు. ఉత్తరప్రదేశ్ లో స్వాతంత్ర్య యోధుల సంఖ్య ఒకటిన్నర లక్షల వరకు ఉన్నదట.

నగరంనుండిమరో ఆంగ్ల వారపత్రిక

హైదరాబాద్, మే 11

"ఆంధ్రరిపోర్టర్" నూతన ఇంగ్లీషు వారపత్రిక త్వరలో హైదరాబాద్ నగరమునుండి ప్రచురింపబడనున్నట్లు తెలిసింది. దీనికి శ్రీ ఎస్ జి పి యోగే సంపాదకులుగా వ్యవహరిస్తారు.

స్థిర సం॥ వైశాఖ బ॥ త్రయోదశి
రా. 11-58 రేవతి సా. 4-6
ఉ. శే. వ. 5-59 వరకు
(శాలివాహన శకము: 22-2-1883)
12-5-1961 శుక్రవారము

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

12 మే 1961

శుక్రవారము

"అనఘా దుఃఖాత్మకమగు, నసత్యం బడఁగించుటకుఁ బ్రయత్నమున సుధీజను లాచరింతు రనిశం,బును మోహ విఘాతి నియమములు నిష్ఠమెయిన్."

— భారతము (శాంతి)

గురు దేవుడు రవీంద్రుడు

(2)

సమస్త ప్రపంచము రవీంద్రుని ఆయన జీవిత కాలములోనే కళామయమూర్తిగా, సాహిత్య ప్రపంచమునకు నిర్మాకుటసార్వభౌమునిగా కీర్తించి గౌరవించినది. కేవలము సాహిత్య కళారంగములకు మాత్రమే రవీంద్రుని కృషి పరిమితము కాలేదు. ఇల్లు గాలుచున్నప్పుడు వీణను వాయించు ప్రబుద్ధుడు రవీంద్రుడు కాడు. దేశ సమస్యలను, ప్రజల సమస్యలను, మానవాళి సమస్యలను సర్వదా దృష్టిలో నుంచుకొని, వాని పరిష్కారానికి శక్తివంచన లేక పాటుపడిన మహనీయుడు రవీంద్రుడు. ఆయన జీవితములో యిందుకు ఉదాహరణము లనేకము పేర్కొనవచ్చును.

గాంధీజి భారత రాజకీయ రంగములో ప్రవేశించకముందే, అంటరానితనమును నిర్మూలించవలెనని ప్రబోధించిన కరుణార్ద్రహృదయుడు రవీంద్రుడు. ఆనాడు కర్జన్ ప్రభువు వంగ రాష్ట్రమును విభజించి హిందూ ముస్లిం విద్వేషాలను రెచ్చగొట్టి, విభజించి పరిపాలించు ప్రాతిపదికమీద భారత దేశమును శాశ్వతముగా ఇంగ్లీషు పరిపాలన క్రిందవుంచుటకు ప్రయత్నించినప్పుడు రవీంద్రుడు ముందుకువచ్చి, వంగ రాష్ట్ర విభజనను ప్రతిఘటించి, తన రచనల ద్వారా ప్రజలను మేలుకొల్పి, హిందూ, ముస్లిం విభేదాలు పాటించక వంగీయులందరును రాష్ట్ర విభజనను వ్యతిరేకించి, కర్జన్ ప్రభువు మరియు ఇంగ్లీషు ప్రభుత్వము యీ విభజనను విరమించుకొనునట్లు చేసిన సత్యము మన స్వాతంత్ర్యోద్యమ చరిత్రతో పరిచయము గల వారందరికిని బాగుగా తెలిసియే యున్నది. కత్తికన్న కలము శక్తివంతమైనదని రవీంద్రుని లేఖని నిరూపించినది. దౌలత్ చట్టమును ఆమోదించిన తరువాత, కొన్ని రోజులకు జనరల్ డయ్యర్ అమృత్ సర్ లోని జలియన్ వాలా బాగులో పండుగ జేసికొనుటకొరకు సమావేశమైన అమాయక ప్రజలమీద తుపాకిగుండ్ల వర్షము కురిపించి, రక్తపు టేరులను ప్రవహింపజేసిన సందర్భమున రవీంద్రుడు యీ కిరాతక కృత్యములను ఖండించి, బ్రిటిష్ ప్రభుత్వము తనకు యిచ్చిన సర్ బిరుదమును త్యజించిన సంఘటన భారత జాతీయోద్యమ చరిత్రలో అచంద్రతారార్కము సంస్మరణీయమైనది. నిష్కళంకమైన రవీంద్రుని దేశభక్తి భారత ప్రజలకు సర్వదా మార్గదర్శకమైనది కావుననే గాంధీజివంటి ఋషీశ్వరుడు, ఉత్తమ పురుషుడు, రవీంద్రుని గురుదేవునిగా భావించియుండిరి.

కుల, మత, వర్గ విభేదాలకు అతీతుడైన మనీంద్రుడు రవీంద్రుడు సమస్త ప్రపంచమును తన కుటుంబముగా భావించుకొనిన ఉదార చరిత్రుడాయన. పగవానికి మానవునికి మధ్య యెటువంటి అడ్డుగోడ లుండరాదని ఆయన పలుమారు ఉద్ఘాటించినారు. రంగు, దేశము కులము, మతము మొదలైన కృత్రిమ వ్యత్యాసాలు మానవులమధ్య హెచ్చుతగ్గులకు కారణము కారాదని ఆయన తన రచనలలోను, ఉపన్యాసాలలోను, అసందిగ్ధముగా అనేక పర్యాయములు ఉద్ఘాటించినారు. రెండవ ప్రపంచ సంగ్రామములో జరిగిన మానవ మారణహోమము ఆయన హృదయానికి తీవ్ర ఆఘాతము కలిగించిమానవునిలో ఆయనకుండిన విశ్వాసమును ఒక సందర్భములో సన్నగిల్లునట్లు కూడ చేసినసంగతి గమనించదగి యున్నది. అయినప్పటికిని, యెన్నటికైనను మానవాళికి వివేకము కలుగక పోదనియు, మానవునిలో విశ్వాసమును పోగొట్టుకొనునంతటి ఘోర పాపమును తాను చేయజాలననియు తన అవసానమునకు ముందు రవీంద్రుడు ఉద్ఘాటించి యుండెను. ప్రపంచ రాజకీయ రంగములో శ్రీ నెహ్రూ అనుసరించుచున్న, అమలు జేయుచున్న ఆశయాలను, విధానాలను గమనించినప్పుడు, వాని మీద రవీంద్రుని ప్రభావము కొంత స్పష్టముగా గోచరించగలదు. రవీంద్రుడు ప్రపంచ పౌరుడు; సౌందర్య మూర్తి; శాంతిదూత. ఆయనను అభినందించుచు ప్రకటించిన సంపుటానికి ఐన్‌స్టయిన్, రోమారోలా, జగదీశచంద్రబోస్ మహాత్మ గాంధీ గార్లు సంపాదకులుగా నుండిరని చెప్పినచో రవీంద్రుని వ్యక్తిత్వమును చక్కగా ఊహించుకొనవచ్చును.

బడ్జెట్ రహస్యాల వెల్లడి కేసు

నలుగురికి జైలుశిక్షలు

న్యూఢిల్లీ, మే 11

రాష్ట్రపతి భవన్ ప్రింటింగ్ ప్రెస్ మాజీ ఫోర్ మెన్ ఎఫ్. ఎక్స్. జాకబ్ ఢిల్లీ వ్యాపారస్తుడు డి. పి. చాడా అధికార పత్రాల రహస్య చట్టము క్రింద కారీ రెండు సంవత్సరాల కఠిన శిక్ష విధింపబడినారు. బడ్జెట్ వెల్లడి కేసు సందర్భముగా వీరికి అడిషనల్ సెషన్స్ జడ్జి శిక్షను వేశారు

ఐ. పి. సి చట్టము క్రింద జాకబ్ చాడా హీరాలాల్ కొటారీ నందలాల్ మోరేకు మరో సంవత్సరము పాటు శిక్షలు వేయబడినవి పైశిక్షలు ఇవి ఏక కాలములోనే అమలు పరచబడుతవి. కొటారికి ఇంకా 25 వేల రూపాయలజరిమానా లేనిచో మూడు నెలల కఠినశిక్ష విధింపబడినది. ఇవన్నీ 1956-57 బడ్జెట్ వెల్లడి కేసుకు సంబంధించినవి.

కెన్యా విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు

బొంబాయి, మే 11

భారతదేశంలో కెన్యావిద్యార్థులు విద్యాభ్యాసమును కొనసాగించడానికై భారతదేశం ఇచ్చే స్కాలర్ షిప్‌ల సంఖ్యను పెంచగలదని కెన్యా ఆఫ్రికన్ జాతీయ యూనియన్ అధ్యక్షులు జె. జిచురు శాంతాక్రజ్ విమానాశ్రయంలో పత్రికల వారికి ఇచ్చిన ఒక ఇంటిర్వ్యూలో తెలిపారు.

జిచురు నైరోబి నుండి గతవారం ఇక్కడికి వచ్చారు.

దక్షిణాఫ్రికా అధ్యక్షునిగా స్వార్ట్ ఎన్నిక

కేప్‌టౌన్, మే 11

దక్షిణాఫ్రికా రిపబ్లిక్ తొలి అధ్యక్షునిగా చార్లెస్ రాబర్టు స్వార్ట్సు ఎన్నుకోబడినాడు.

ఈఎన్నిక పార్లమెంటు మరియు సెనెటర్ సభ్యులచే జరిగింది. స్వార్ట్సు వయస్సు 66 సంవత్సరాలు. 1960 జనవరినుండి దక్షిణాఫ్రికా గవర్నర్ జనరల్ గా ఉంటున్నాడు. అంతకు క్రితము 12 సంవత్సరాలు న్యాయ మంత్రిగా పనిచేశాడు.

ప్రాంతీయసైన్యానికి జనరలుకౌల్ సూచనలు

న్యూఢిల్లీ, మే 11

దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడితే దానిని తట్టుకోడానికి దేశం యొక్క ద్వితీయ రక్షణ రేఖని పటిష్ఠంచేసే నిమిత్తం ప్రాంతీయసైన్యం సిబ్బందీ, ప్రజలూ పరస్పరసహకారంతో కలిసిమెలిసి వ్యవహరించాలనీ, దేశ రక్షణ శక్తిని సమఘటితపరచాలని సైనికప్రధానకార్యాలయంలోని సైనికప్రధాని లెఫ్టినెంట్ జనరలు బి ఎం. కౌల్ ప్రాంతీయసైన్యం, లోక్ సహాయక సేనల తృతీయ వార్షికసమావేశాన్ని మొన్న ఉదయంఇక్కడప్రారంభిస్తూ విజ్ఞప్తిచేశారు. ఈ పొరదళాలు విజయవంతం కావాలంటే ఆదళాల శక్తిని, ఉత్సాహాన్ని, కృషిని ద్విగుణీకృతం చేయడం అత్యవసరమనీ, యీ విషయంలో జాప్యం పనికిరాదనీ ఆయన అన్నారు. ప్రాంతీయసైన్యం ఎదుర్కొంటున్న ప్రాథమిక సమస్యలను గురించి ప్రస్తావిస్తూ, ఆదళంలో చేరడానికి ప్రజలుఎక్కువగా ముందుకు రావడంలేదనీ, సైనికకావాలుకుతగినంత మంది హాజరుకావడంలేదనీ సాంకేతికసిబ్బందీ కొరత ఇంకా తీరలేదనీ, త్వరలోనే యీ ఇబ్బందులు తొలగిపోగలవని కామాశిస్తున్నామనీ ఆయన అన్నారు.

లోకసహాయక సేనను గురించి ప్రస్తావిస్తూ అనేకమంది పౌరులకు శిక్షణ ఇవ్వబడినదనీ, దానివల్ల వారు దేశానికి ప్రయోజనకరమైనసేవచేయడానికి వీలు యేర్పడిందనీ, దళం సిబ్బందిలో దేశప్రేమ, దేశరక్షణ, స్వయంసహాయకావాలు పెంపొందాలనీ ఆయన విజ్ఞప్తిచేశారు.

ప్రాంతీయసైన్యం చైర్మెన్ జనరల్ బ్రిగేడియర్ హర్నామ్ సింగ్ లెఫ్టినెంట్ జనరలు కౌల్‌కు స్వాగతం చెప్పి, ఆరెండుసహాయకసైనికదళాలు ప్రముఖపాత్రను నిర్వహించాలనీ, మామూలు సైన్యంతోపాటు బాధ్యతలను నిర్వహించాలనీఅన్నారు. ఏసమయంలో అత్యవసరపరిస్థితి యేర్పడినా దానిని తట్టుకోడానికి ప్రాంతీయ సైన్యం సిద్ధంగా వుండాలనీ, సిబ్బంది పేకరణలోపాలు త్వరలోనేసర్దుబాటు కాగలవనీ అన్నారు.

.....

కాంగ్రెసు టికెట్ కై తీసుకొనే డిపాజిట్టు

ప్రస్తుత ఎం. పి. లు, ఎం.ఎల్.ఏ లకు ఉండకుండా చూడాలని

మెమొరాండం

న్యూఢిల్లీ, మే 11

ప్రస్తుత లోకసభ మరియు రాష్ట్ర శాసన సభ్యులు తిరిగి వచ్చేఎన్నికలలో పోటీ చేయదలచే పక్షంలో కాంగ్రెసు టికెట్ ఇవ్వడానికి డిపాజిట్ తీసుకోరాదనికోరుతూ దాదాపు 50మంది కాంగ్రెస్ ఎం.పి.లు కాంగ్రెసు అధ్యక్షునికి ఒక మెమొరాండం సమర్పించారు.

వచ్చే ఎన్నికలకు పోటీ చేయదలచే కాంగ్రెసు అభ్యర్థులు ఎ. ఐ. సి. సి. కి కొంత డబ్బు డిపాజిట్ రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. వారికి కాంగ్రెసు టికెట్ ఇవ్వబడకపోయిన ఆ డబ్బు వాపస్ చేయబడగలదు.

చెన్నూర్‌లో విద్యుచ్ఛక్తి ప్రారంభం

హైద్రాబాద్, మే 11

మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి, ఆసిఫాబాదుల పర్యటనానంతరం ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నగరమునకు తిరిగి వచ్చారు.

మంచిర్యాలలో ముఖ్యమంత్రికి ఘనమైన స్వాగతమిచ్చుటే కాక సన్మాన పత్రము కూడ సమర్పించబడింది. మంచిర్యాల, చెన్నూరులందు ఆయన హరిజనుల సమావేశములలో నుపన్యసించారు. చెన్నూరులో ముఖ్యమంత్రి విద్యుత్తును కూడ ప్రారంభించారు.

ఆసిఫాబాదును దర్శించినపుడు ముఖ్యమంత్రి కొండ తెగల వారి సమావేశంలో ఉపన్యసించారు. మొన్న రాత్రి బెల్లంపల్లిలో కాలరీల కార్మికులు ముఖ్యమంత్రిని సత్కరించారు. శ్రీ జి. వెంకటస్వామి యీ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట నున్నారు.

కాంగ్రెస్ పరిపాలన ప్రజలకు లాభదాయకంగా లేదట

ప్రజాపార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి ప్రకటన

విజయవాడ, మే 11

రాజకీయ, ఆర్థిక, నైతిక దృక్పథాలలో వేటితో పరిశీలించినా కాంగ్రెసు పరిపాలన ప్రజలకు లాభదాయకంగా లేదని అంతా అంగీకరిస్తున్న విషయమే. ప్రస్తుత పరిస్థితులలో నేనూ నా పార్టీ కాంగ్రెసుకు దూరంగా ఉండటంవలననే దేశానికి అధికంగా ఉపయోగం వుంది. అయితే పార్టీ వర్గ ప్రయోజనాలను గాక ప్రజాక్షేమానికి సంబంధించి ప్రభుత్వం తీసుకొనే నిర్దిష్ట చర్యలను సమర్థించేందుకు నాకు ఎలాంటి అభ్యంతరం లేదు అని ప్రజాపార్టీ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఇటీవల శ్రీ వి. వి. జి. రాజు చేసిన ప్రకటనకు సమాధానంగా తెలియచేస్తున్నారు.

కాంగ్రెసులో చేరుమన్న శ్రీ రాజు ఆహ్వానానికి కృతజ్ఞత తెలియజేస్తూ ఇలా ప్రకటించారు. ఆహ్వానము లేక నేను కాంగ్రెసుకు దూరంగా లేను ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు, ఆ సంస్థలో ఇంకా కీలకస్థానాలు అధిష్ఠించిన ఇతర మిత్రులూ నాకు నాలుగేండ్లుగా ఆహ్వానాలు పంపుతూనే ఉన్నారు కాంగ్రెసులో నీతి, జాయితీ, పరిపాలనా లోపాలు మొదలగు అనేక ముఖ్యమైన సమస్యలపై భేదాభిప్రాయం వచ్చి కాంగ్రెస్ నుంచి 1951 లో వైదొలగాను ఇప్పుడు వెనుకకు వెళ్ళే ఉద్దేశంలేదు

కాంగ్రెసులో పదవీ వాంఛనాలేదని నేను బయటవుంటున్నట్లు విజయనగరం రాజా ప్రకటన స్ఫురింపచేస్తున్నది. కాని నిజమైన పరిస్థితి అది కాదని అందరికీ తెలుసు ఏ పద్ధతిగా చూసినా కాంగ్రెసు పాలన దేశానికి లాభదాయకంగా లేదు. ఇందు వల్ల ప్రజాపార్టీ ప్రత్యేక పార్టీగానే వుండవలసివుంది.

ఇదివరలో, రాజాకూతమకూ జరిగిన సంప్రదింపులను వివరిస్తూ ఆయన ఇలా అన్నారు. "రాజాసాహెబ్ నన్ను ఢిల్లీలో ఒకమారు కలుసుకుని ఆంధ్ర ప్రదేశ్ లో ప్రతిపక్షాలను ఐక్యము చేయవలసిన అవసరం గురించి దీనికి సంబంధించి ఉభయవర్గాల కార్యక్రమాలను సమన్వయంచేసి కృషిచేయవలసిన అగత్యాన్ని గురించి చర్చించారు. నేనీ అభిప్రాయంతో ఏకీభవించాను కాఫీ బోర్డు అధ్యక్షత పదవికి రాజీనామా ఇచ్చిన తర్వాత పార్టీల సమీకరణకు తీసుకోవలసిన చర్యలపై రాజాతో సంప్రదించాలనుకున్నాను కాని ఇది జరగక ముందే ఆయన కాంగ్రెసులో చేరారు. ఇందువల్ల ఉభయులమూ కలిసి పనిచేసే కార్యక్రమం ఆగిపోయింది. రాజా కట్లు నాకు అపారగౌరవం వుందిగాని ఆయన ఆహ్వానం అంగీకరించలేక పోతున్నాను. మేమూ మా పార్టీ ప్రత్యేకంగా నిలబడి దేశానికి చేతనైనంత వరకూ సేవచేస్తానని ఈ సందర్భంలో స్పష్టంచేస్తున్నాను. విశాఖజిల్లా శ్రేయస్సును గురించి కూడా శ్రీ రాజా మాట్లాడారు. పార్టీ, వర్గ ప్రయోజనాలు గాక జిల్లా ప్రజల క్షేమానికి తీసుకునే చర్యలన్నింటిపైనా సమష్టి కృషి చేయవచ్చును. ఇలాంటి విషయంలో ప్రజాభీష్టాన్ని అనుసరించి మేము వ్యవహరిస్తాం.

అమెరికా ఉపాధ్యక్షుని ఢిల్లీ రాక

మే 13, 14 ల్లో నెహ్రూతో చర్చలకై

న్యూఢిల్లీ, మే 11

అమెరికా ఉపాధ్యక్షుడు లిండాన్ జాన్సన్ భారత రాజధానికి మే 18న వచ్చి రెండు రోజులుంటాడు. ఆయన ప్రధాని శ్రీ నెహ్రూతో లావోస్, వీట్నాం సమస్యల్ని చర్చించగలడని తెలుస్తున్నది.

జాన్సన్ 20 న కరాచీకి వెళ్తాడు.

(సేఫెస్)

లియోపాల్డ్ విల్లకి షోంబే మార్పిడి

బ్రిస్సెల్స్, మే 11

కాంగో కేంద్ర ప్రభుత్వంచే నిర్బంధంలో ఉంచబడిన కటాంగా అధ్యక్షుడు ప్రసిడెంట్ మోయిసే షోంబే కాట్విల్ హాట్ విల్లి నుండి సాయుధ రక్షణలో లియోపాల్డువిల్లికి మార్చబడినారు.

ఈతని విదేశాంగమంత్రి ఎవరిస్టా కింబా గూడా ఈతని వెంటనే లియోపాల్డువిల్లికి మార్చబడినారు.

'రవీంద్రుడు విశ్వకవి'

శ్రీ పింగళి లక్ష్మీకాంతం అభిభాషణ

విజయవాడ, మే 11

"సంస్కృతంలో కాళిదాసుకు ఎటువంటి స్థానం కలదో బెంగాలీ భాషలో రవీంద్రునికి అటువంటి స్థానం కలదు. కాళిదాసు, రవీంద్రుడూ భారతమాత సమర్పించిన విశ్వకవులు" అని ఆచార్య శ్రీ పింగళి లక్ష్మీకాంతం శ్రీ రామమోహన గ్రంథాలయంలో రవీంద్ర లలితకళా సమితివారు జరిపిన శత జయంత్యుత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ అన్నారు.

శ్రీ పైడిపాటి వారి ఓ రవీంద్రా, ఓ కవీంద్రా అనే గేయంతో సభ ప్రారంభమైంది ఆంధ్ర లయోలా కళాశాల ఉపన్యాసకుడు శ్రీ వి.వి. కృష్ణరావు సభను ప్రారంభిస్తూ రవీంద్రుని వేదాంతం, సిద్ధాంతాలూ మానవకోటికి వేలాది సంవత్సరాలుగా ఆదర్శ ప్రాయాలుగా వుండగలవన్నారు.

కేంద్ర ప్రభుత్వ ఎకైజాఖా అసిస్టెంటు కలక్టరు శ్రీ నియోగి రవీంద్ర లలితకళా సమితివారు ప్రచురించిన "రవీంద్ర దర్శిని" ఆవిష్కరించారు.

శ్రీ శ్రీనివాస చక్రవర్తి స్వాగతం చెప్పారు.

శ్రీ పింగళి లక్ష్మీకాంతం తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు: రవీంద్రుడు గొప్పవేత్త. ఆయన అనువాదాలు చదివి మాత్రమే ఆయనను గురించి మాట్లాడటంవల్ల కాళిదాసు, కాళిదాసాది మహాకవుల విషయంలో కూడా అంతే అనువాదాలలో మహాకవుల పదగుంఫన, రామణీయకత ఎంత గొప్ప అనువాదకుడైనా ఇమడ్చలేడు. తిక్కన, రవీంద్రుడూ ఇద్దరూ సమగ్ర జీవితాన్ని గడిపిన మహాకవులు. కేవలం కవిత్వ విషయాలేగాక అన్ని విషయాలు వారికి పరిపూర్ణంగా వచ్చును. భారతీయ విజ్ఞానాన్ని పూర్తిగా ఆకళింపు చేసుకొని రూపకల్పన చేసిన విశ్వశిల్పి కవి పండితుడూ, మహాపురుషుడూ అని శ్రీ లక్ష్మీకాంతం అన్నారు.

శ్రీ యుతులు పోలవరపు రామచంద్రరావు, శాటూరి వెంకటేశ్వరరావు, కొడాలి చామోదరయ్య, ఎన్. సి. హెచ్. కృష్ణమాచార్యులు, దుర్గానంద్, శ్రీ ఉన్నవ రాజగోపాల కృష్ణయ్య ప్రభృతులు మాట్లాడారు.

శ్రీ ఉప్పులూరి శ్రీ రామకృష్ణ శాస్త్రి అభినందనలు తెల్పారు.

సాయంత్రం జరిగిన రవీంద్ర సాహిత్య సభలో శ్రీ యుతులు దుర్గానంద్, విద్వాన్ విశ్వం, యండమూరి సత్యనారాయణరావు, రెంటాల గోపాల కృష్ణ ప్రభృతులు తమ అనుభవాలు వినిపించారు.

శ్రీ శాటూరి వెంకటేశ్వరరావు మే 7 న హైద్రాబాదు కేంద్రంనుంచి ప్రసారమైన తమ పద్యాలను వినిపించారు.

శ్రీమతి నియోగి రవీంద్ర సంగీతాన్ని పాడారు.

"బలిదానం" నాటకం ప్రదర్శించారు.

(మా. వి.)

త్వరలో చర్మబోర్డు యేర్పాటు

చర్మ పరిశ్రమాభివృద్ధికై ప్రభుత్వ సంకల్పం

హైద్రాబాద్, మే 11

పరిశుద్ధ నిర్ణయప్రకారము ఆంధ్రప్రదేశ్‌కు త్వరలో ఒక చర్మ బోర్డు ఏర్పాటు జరగలదని తెలియుచున్నది రాష్ట్రంలో చర్మపరిశ్రమనభివృద్ధి పరచుటకు ఉన్న తాత్కాలిక సంఘం నివేదిక పరిశీలనానికి సమర్పించబడింది. ఇంతవరకు చర్మ పరిశ్రమాభివృద్ధికి ఖాది, గ్రామోద్యోగ పరిశ్రమల కమిషన్, రాష్ట్ర ప్రభుత్వం సహాయపడుచున్నవి చర్మబోర్డు నియమింపబడిన తర్వాత అదే యీపనినినిర్వహిస్తుంది.

ఇతర రాష్ట్రాలనుండి చర్మపు వస్తువుల దిగుమతిని తగ్గించు నుద్దేశముతో ప్రభుత్వం హైద్రాబాద్ టాన్నరీస్ లిమిటెడ్‌ను రు. 12 లక్షలు చెల్లించి వశపరచుకొని మేలు రకానికి చెందిన చర్మ వస్తువుల నుత్పత్తి చేయుటకు సంకల్పించింది

తృతీయ ప్రణాళికా కాలములో చర్మ పరిశ్రమాభివృద్ధికి ఒక కోటి రూపాయలు కేటాయించుట యిచట గమనింపదగి యున్నది.

గోవాసరిహద్దులో సంఘటన

ముగ్గురు పోర్చుగల్ సైనికులకు గాయాలు

బెల్జియం, మే 11

గత శనివారమునాడు గోవా సరిహద్దులో గోవన్ జాతీయ వాదులు పొంచి ఉండి చేసిన దాడిలో ముగ్గురు పోర్చుగల్ సైనికుల గాయపరచారు. ఈ సైనికులు ప్రయాణిస్తున్న జీపు వీరు అమర్చిన డైనమైట్ కు లోనై పేలి ధూరముగా పడిపోయింది.

అంగోలా పరిస్థితి విచారణకుకమిటి

త్వరలో 5 గురు సభ్యులతో ఏర్పరచబడగలదని బోలాండ్ ప్రకటన

న్యూయార్క్, మే 10

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షులు ఫెడరిక్ లోలాండ్ పోర్చుగీస్ అంగోలాపరిస్థితిని విచారించుటకై కొద్ది రోజుల్లోగా ఐదుగురు సభ్యులతో ఒక కమిటి ఏర్పరచబడగలదని వేడు తెలిపాడు.

సోవియట్ స్థిర ప్రతినిధి జోరిన్‌కు వ్రాసిన లేఖలో బోలాండ్ పైకమిటిని తాము ఏర్పరచనున్నటుల సూచించారు. తాము ఈ కమిటి నియామకానికై వివిధ రాజ్యాలతో సంప్రదిస్తున్నామన్నారు. ఈ కమిటిలో రెండు ఆఫ్రికా రాజ్యాలు ఒక లాటిన్ అమెరికా రాజ్యం ఒక ఆసియా ఒక యూరోపు రాజ్యం ఉండగలదని వివరించారు.

కాకినాడలో భాగవత సదస్సు

(మా.వి)

కాకినాడ, మే 11

కాకినాడ ఆంధ్రకళా పరిషత్తు వారి ఆధ్వర్యమున, స్థానిక "శరజార్థి" భవనమందు శనివారం సాయంకాలం భాగవత సదస్సు జరిగింది. పరిషత్ ప్రధాన కార్యదర్శి "కళాదర్శక" రమణ శ్రీ పరిచయోపన్యాసం గావిస్తూ శ్రీమదాంధ్ర భాగవత పరిశీలనానుశీలనముల వివరాలను విశదీకరించారు.

శ్రీ నండూరి సత్యనారాయణగారు శ్రీ పోతనామాత్యుని భాగవతము, శ్రీ కృష్ణ భాగవతముల ఉభయ పక్ష నిరూపణములలో యీ రెండింటిని సవిమర్శకంగా పరామర్శించారు. మూలాతిక్రమణయిత్యాది దోషములు శ్రీ బమ్మెర వారి భాగవతమున కలవని, వాటిని సవరించి రచించడమే తమ ధ్యేయమని ఉపోద్ఘాతంలో ఉద్ఘాటించిన శ్రీ పాద కృష్ణమూర్తి శాస్త్రి కవి సార్వభౌముల భాగవతములోని స్ఖాలిత్యములను పెక్కింటిని శ్రీ సత్యనారాయణగారు సోదాహరణంగా నిరూపించారు. శ్రీ శాస్త్రిగారి ప్రత్యేక రచనా భాగములలోని విశిష్టతను పేర్కొని ప్రశంసించారు. "విమర్శకాగ్రేసర" శ్రీ బండారు తమ్మయ్య, "కవిరాజ" శ్రీ ఉప్పాడ రాజారావు, గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కాలేజి ఆంధ్రభాషోపన్యాసకులు శ్రీ తోకల భాస్కరరావు (స్మార్తి) శ్రీ) మున్నగు ప్రముఖులు సందూరి గావించిన వ్యాఖ్యపై తమతమ అభిప్రాయాలను వ్యక్తంచేస్తూ ప్రసంగించారు. పరిషత్ పక్షమున శ్రీ నండూరి వారి వ్యాఖ్యను ప్రచురించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి రమణ శ్రీ వెల్లడించి, వందనసమర్పణ గావించారు.

బుద్ధజయంతి

కాకినాడ ఆంధ్రకళాపరిషత్తు, దివ్యజ్ఞాన సమాజంవారి సంయుక్తాధ్వర్యమున వైశాఖ పూర్ణిమ ఆదివారం సాయంకాలం బుద్ధజయంతి మహాసభ స్థానిక గౌతమ లాడ్జిలో జరిగింది. "గీతాకోకిల" ఆదిత్య సౌభాగ్యలక్ష్మిచే భగవద్గీతా పఠనము గావింపబడినది. ఆంధ్రకళా పరిషత్ ప్రధాన కార్యదర్శి 'కళాదర్శక' రమణ శ్రీ స్వాగత వచనములను ప్రస్తావిస్తూ, నేడు వైశాఖ పూర్ణిమ బుద్ధ భగవానుని 2561 వ వార్షిక జయంతి; బుద్ధుడు జనన మొందినది ఉపదేశములను పొందినది. నిర్యాణము చెందినది యీనాడే కావున వైశాఖ పూర్ణిమ మహా పర్వదినం అని చెప్పారు.

శ్రీ తోవల్లి కృష్ణ బ్రహ్మశాస్త్రి గారు ప్రధాన వక్తగా దీర్ఘోపన్యాసం గావించారు; ఉపన్యాసం ప్రారంభించే ముందు శ్రీ శాస్త్రి గారు బౌద్ధ ప్రార్థన గావించారు. బుద్ధుని జీవిత విశేషములు, ఉపదేశ ప్రచారములు గూర్చి విపులముగా సభికులకు విశదీకరించారు.

"కవిరాజ", "సాహిత్య విశారద" శ్రీ ఉప్పాడ రాజారావు గారిచే రచింపబడిన అవ్రదిత మహాలయ కావ్యమునందలి "చిత్రశాల" ఘట్టము నుండి "చిత్ర శౌద్ధోదనీయము" అనే కావ్య ఖండాన్ని విద్వాన్ శ్రీ పాలెపు వేంకటరత్నంగారుగానంచేశారు

దివ్యజ్ఞాన సమాజ కార్యదర్శి శ్రీ శ్రీ మాదేటి గోవిందరాజులుగారు వందన సమర్పణ గావించారు

SYLVEX
P.V.C. INSULATED WIRES

వి.ఐ.ఆర్ & సి.టి.ఎస్

సిల్‌వెక్స్ కేబుల్ కంపెని
బొంబాయివారిచే తయారు
చేయబడినవి.
సోల్ ఏజంట్లు
New India Trading Corporation
Kerawala Building
Lohar Chawl
BOMBAY-2.

హైద్రాబాదు-ఎ

శనివారం, మే 18

405.4 మీ (740 కిలోసై)

ఉ. 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని (విజయవాడ నుండి రిలే), 7-00 తె-వా, 7-15 విజయవాడవలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా. 8-30 బృందగానం, 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము. 1-00 "వనితావాణి" (విజయవాడనుండిరిలే), 1-30 లలిత్ సంగీత్: ఎ. మీనాక్షిదేవి, 1-50 తె-వా, 2-00 శాస్త్రీయ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 శాస్త్రీయ సంగీతం, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 బాలానందం, 4-15 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నగరవాణి, 7-00 తె-వా, 7-15 భజన్, 7-30 ప్రసంగము (విజయవాడ నుండి రిలే), 7-40 ప్రసంగము (ఉర్దూ), 7-50 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-00 ఆంగ్లంలో, 8-10 విరామసంగీతం, 8-15 ఎల్. రాయన్న క్లారినెట్, 8-30 రేడియోన్యూస్ రీల్, 8 40 విరామసంగీతం, 8-45 నేటి ప్రసంగము, 9.00 ఆం-వా, 1-15 ఉ-వా, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము షరాఫత్ హుస్సేన్ ఖాన్, (ఢిల్లీ నుండి రిలే). 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హయిద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ: 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ: 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2.10 వయొలిన్: నిలయవిద్వాంసుడు, 2-30 హైదరాబాద్ ఎ వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైద్రాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 7-40 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 7-50 హైద్రాబాదు ఎ వలె, 9-15 విద్యార్థులు నాటిక రచన; ఎ. సనత్కుమార్, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 శుభోదయం ప్రసారవిశేషాలు, 6-40 భక్తి రంజని: 7-00 తె-వా, 7-15 శకుంతలా ఆనందరావు, 7-45 సంగీత శిక్షణ. 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము (హైద్రాబాద్ నుండి రిలే), 1-00 "వనితావాణి" 1-30 వాద్య సంగీతం, 1-50 తె-వా, 2-00 బొమ్మరిల్లు, 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6.00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కృషీయ ప్రణాళిక, ఆశయాలు ఆచరణ మార్గాలు ప్రసంగము బులుసు వెంకట సుబ్బారావు, 7-40 ఫిల్మ్ సంగీతం 8-00 శకుంతలా ఆనందరావు, 8-30 రేడియో వార్తా చిత్రం, 8-40 లలితగీతం, 9-00 ఆం-వా, 9-15 నాటిక (హైదరాబాదు నుండి రిలే), 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము షరాఫత్ హుస్సేన్ ఖాన్ (ఢిల్లీ నుండి రిలే) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

లేఖావళి

పోచంపాడు ప్రాజెక్టు

ఆర్యా!

మీ పత్రికలో "పోచంపాడు"ను గురించి పడినవార్తలనుచూచి మేము నిజముగా హడలి పోయాము. కొలది సంవత్సరములలోనే తయారయి తెలంగాణా ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తుందని అనుకున్న పోచంపాడు ప్రాజెక్టు, వాయిదా పడటమా? ఇది అధర్మమే అవుతుంది. కేంద్రము ఈ విధముగా చేయడము తెలంగాణా ప్రజల నోళ్ళలో దుమ్ముకొట్టడమే.

ఏనాడో పీటికి ప్రాథమికముగా మంజూరి యిచ్చి మరల యీనాడు వాటిని వాయిదా వేయడంసబబేనా?

ఈపనిని చేసి తెలంగాణా ప్రజలకు తీరని అపకారము చెయ్యవద్దని కేంద్రాన్ని మనఃపూర్వకముగా కోరుచున్నాము.

కేంద్ర ప్రభుత్వం యీవిషయమై కొంచెము నిదానముగా ఆలోచించి "ఇతర రాష్ట్రాల" ఒత్తిడికి లోబడుండ ఆంధ్ర రాష్ట్రము పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులను నిర్మించుకొనుటలో ఆటంకము కలిగించకుండా న్యాయము చేకూర్చాలని ప్రార్థిస్తున్నాము.

ఇట్లు

హోసాకొత్తూర్ తా॥ 11-5-61 | కె. అంజిరెడ్డి ఎం. పద్మనాభరెడ్డి

పోర్చుగల్‌కు యు. ఎస్. ఆర్థిక సహాయము

ఆఫ్రికాలోని వలసలకు స్వాతంత్ర్య ప్రదానం చేసినచో

వాషింగ్‌టన్, మే 11

పోర్చుగల్ ఆఫ్రికాలోని తనవలసలకు స్వాతంత్ర్యాన్ని ఇవ్వడంవల్ల ఆర్థికంగా కలిగేనష్టాన్ని పూరించుకోడానికి యునైటెడ్ స్టేట్సు సహాయపడడానికితన ఆయత్తతను వ్యక్తపరచింది.

ఐక్య రాజ్యసమితిలో ఆంగోలా పరిస్థితిపై చర్చకు యునైటెడ్ స్టేట్సు ఎందుకు ఓటుచేయవలసి వచ్చినదో వివరిస్తూ పోర్చుగల్‌కు ఇట్టి సహాయాన్ని ఇచ్చుటకు తన సంసిద్ధతను వ్యక్తంచేసింది. వలసవిధానాన్ని పోర్చుగల్ సవరించుకొనడం ఉత్తమమని సూచించింది. ఆంగోలా మొజంబిక్ పరిస్థితి ఉపద్రవకరంగా తయారవుతున్నదని అందువల్ల పూర్తి ఆఫ్రికాలోనే తీవ్రపరిణామాలు ఉత్పన్నం కాగల ప్రమాదమున్నదని యునైటెడ్ స్టేట్సు అభిప్రాయపడినది.

టాగూర్ గొప్ప సాహిత్య నిధి

రోటరీక్లబ్ నిర్వహించిన సభలో శ్రీ గోపాల్ రెడ్డి అభివర్ణన

హైద్రాబాద్, మే 11

"వివిధ విషయాలలో ప్రతిభ కలవాడు. గొప్ప సాహిత్యనిధిని మనకందించినవాడు రవీంద్రుడు" అని టాగూర్ శత జయంత్యుత్సవాల సందర్భంగా నేడిచట హైదరాబాదు రోటరీక్లబ్బు సమావేశములో మాట్లాడుచు కేంద్ర పనులు, గృహనిర్మాణ, పరిశ్రమల మంత్రి శ్రీ బి. గోపాల్ రెడ్డి అభివర్ణించారు.

టాగూర్ శత జయంత్యుత్సవాలను నిర్వహించుటవల్ల భారతీయ భాషలు యింకా సంపన్నవంతము కాగలవని ఆయన అభిప్రాయము వెలిబుచ్చారు.

శాంతినికేతనములో శిక్షణ పొంది, గురుదేవుని రచనలను కొన్నింటిని తెలుగులోకి అనువాదము చేసిన శ్రీ గోపాల్ రెడ్డిని రోటరీక్లబ్బుఆర్యక్షులు శ్రీ పి. ఎల్. భండారీఅభినందించారు.

"భారతీయుల కవనరమున్న భావ ప్రేరితమును టాగూరు పూరించారు. ఆయన భారతదేశమునకు అంతర్జాతీయ కీర్తి వార్జించారు. టాగూరు లాంటి మహోన్నతవ్యక్తులు అరుదు. 70వ సంవత్సరమున టాగూరు గొప్ప కళాకారుడుగా అందరిచే కీర్తింపబడ్డాడు. ఆయన ఒక్కడే భారతీయులకు గొప్ప కీర్తి నార్జించాడనవచ్చు. మహర్షి అయిన టాగూరు స్వాతంత్ర్య పోరాటమునకు కూడ చేయూత నిచ్చారు" అని డా॥ గోపాల్ రెడ్డి అన్నారు.

ఆంధ్రప్రదేశ్ కిళ్ళీషాపుల యజమానుల సంఘం

రాష్ట్రస్థాయిలో యేర్పాటు చేయుటకు యత్నం

వరంగల్, మే 11

ఆంధ్రప్రదేశ్ కిళ్ళీషాపు యజమానుల సంఘ కన్వీనర్ శ్రీ రాజెరాజ మౌళి యిలా ప్రకటిస్తున్నారు:

గత నెల ఆఖరివారములో విజయవాడలో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి జిల్లాకు చెందిన యజమానుల సంఘ అధ్యక్ష కార్యదర్శులు సమావేశమై నేటి క్లిష్టపరిస్థితిని ఎదుర్కొటానికి ఆంధ్రప్రదేశ్ స్థాయిలో సంఘాన్ని రూపొందించాలని నిర్ణయము జరిగింది. అడహాక్ కమిటీని ఒకటి స్థాపించి జిల్లాలవారిగా అర్గనైజేషన్ చేయాలని జులై 15 నాటికి ఆంధ్రప్రదేశ్ సంఘాన్ని స్థాపించాలని ఈ సమావేశములో నిర్ణయించాం.

ఈ కమిటీవారు జూన్ మొదటి వారములో ఒక్కొక్కరు రెండేసి జిల్లాల చొప్పున పర్యటించటానికి నిర్ణయము జరిగింది. ఆయాజిల్లాల సంఘాలవారు క్రొత్తసంఘాలను స్థాపించి కమిటీ వారికి ప్రోత్సాహ మివ్వాలని ఆశిస్తున్నాను.

అడ్‌హాక్ కమిటి

అడహాక్ కమిటీ మెంబర్లుగా యీక్రింది వారిని నియమించటము జరిగింది. (1) శ్రీ రాజెరాజ మౌళి (వరంగల్). (2) వడ్లమూడి నాగేశ్వరరావు (విజయవాడ). (3) శ్రీ చింతలపూడి రాములు (గుంటూరు). (4) శ్రీ వాయుడు నాగేశ్వరరావు (బందరు). (5) శ్రీ ఉప్పిరెట్ల నాగేశ్వరరావు (పెడన). (6) యాదాడి సన్యాసిరావు (తణుకు). (7) శ్రీ కంచనపల్లి సత్యనారాయణరావు, (నల్లగొండ)గారలు సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

ఈనెల ఆఖరివారములో అడహాక్ కమిటీ మొదటి సమావేశము రాజధాని నగరము హైదరాబాదులో జరుపుటకు సన్నాహములు జరుగుతున్నాయి.

శ్రవ్య దృశ్య విద్యా జాతీయసంస్థసమావేశం

న్యూఢిల్లీ, మే 11

శ్రవ్యదృశ్య విద్యా పరికరాలు విద్యారంగంలో ప్రముఖ పాత్రను కలిగివున్నాయనీ, బాలలదృక్పథాన్ని విస్తృతపరచడానికేగాక, శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఆధునిక పురోభివృద్ధిని బాలలు తెలుసుకోడానికి విశేషంగా తోడ్పడగలవనీ కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఆర్. పి నాయక్ శ్రవ్య దృశ్య విద్యావిషయాలజాతీయలోద్దేశంచమ సమావేశానికి అధ్యక్షతవహిస్తూ చేసిన ప్రసంగంలో పేర్కొన్నారు. విదేశాలనుంచి హెచ్చుఖరీదుగల శ్రవ్యదృశ్య విద్యాపరికరాలనుదిగుమతి చేసుకోడం కంటే చవుకధరకు వాటిని స్వదేశంలోనే తయారుచేసే అవకాశాలను అరంగంలో నిపుణులైనవారు పరిశీలించాలనీ, పాఠశాలలలో ఉపరికరాలను బహుళ ప్రచారంలోకి తీసుకురావడానికి అధ్యాపకులు ఎక్కువగా పాటుపడాలనీ, అధ్యాపకులకుకూడా అందుకవసరమైన శిక్షణయివ్వాలనీ శ్రీ నాయక్ చెప్పారు

వివిధరాష్ట్రాల ప్రతినిధులు, వివిధ మంత్రిత్వశాఖ ప్రతినిధులూ, విద్యా ప్రవీణులు, శ్రవ్యదృశ్య విద్యాపరికరాల ఉత్పత్తిదార్ల ప్రతినిధులు, దిగుమతి వ్యాపారుల ప్రతినిధులు యీ సమావేశానికి హాజరైనారు. దేశంలోని విద్యాసంస్థలలో ఫిల్ముల లభ్యాలభ్యాలు. వినియోగం మొదలైన వాటిని గురించి పరిశీలనలు జరపడానికి ఒకసంఘాన్ని నియమించే విషయం, జాతీయ శ్రవ్యదృశ్యవిద్యా సంస్థ నివేదిక యీసమావేశంలో చర్చకు రాగలవు.

మూడవ ప్రణాళిక తుది స్వరూపం

జూన్‌లోగా నికరపరచ బడగలదని కేంద్ర ఆర్థికమంత్రి వెల్లడి

సూరత్, మే 11

ఈ సంవత్సరం జూన్ ఆఖరువరకు మూడవ పంచవర్ష ప్రణాళిక తుది స్వరూపం నికరపరచ బడగలదు. జాతీయాభివృద్ధి మండలి దీనికి సంబంధించిన వివరాల ఈ నెలలోగా రూపొందించ గలదు.

కేంద్ర ఆర్థిక మంత్రి మురార్జీ దేశాయి నిన్న ఈ విషయాన్ని వెల్లడిస్తూ మూడవ ప్రణాళిక పెద్దదిగా ఉండాలని అంతా కోరుతున్నారని అదేవిధంగా పరిశ్రమలు వ్యవసాయం సాంఘిక సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వబడాలని నిశ్చయింప బడినదని తెలిపారు.

ఇండియా అఫ్ఘనిస్తాన్‌లమధ్య రేడియో-టెలిఫోనుసంబంధాలు

న్యూఢిల్లీ, మే 11

భారతప్రభుత్వ రవాణాకమ్యూనికేషన్ల మంత్రి డా॥పి సుబ్బారాయన్, అఫ్ఘనిస్తాన్ ప్రభుత్వ కమ్యూనికేషన్ల మంత్రి మహమ్మద్ మురీద్ పరస్పరం అభినందనలు సందేశాలు అందజేసుకోవడంతో, ఇండియా అఫ్ఘనిస్తాన్‌లమధ్య మొన్న రేడియో టెలిఫోను సంబంధాలకు ప్రారంభోత్సవం జరిగింది

ఈ సర్క్యూట్ షెడ్యూలుపద్ధతిపై మంగళ, గురు, శనివారాలలో భారతీయ కాలమానం ప్రకారం ఉదయం 11 గంటలు మధ్యాహ్నం 12 గంటల మధ్య పనిచేస్తుంది. మూడునిముషాల సంభాషణకు రు. 30 రుసుము పుచ్చుకుంటారు. ప్రతి అదనపునిముషానికీ రు. 10 కట్టవలసి ఉంటుంది. రిపోర్టు రుసుము రు. 3.

శాసనసభ నియోజకవర్గాలకు అప్పిలేట్ ఆఫీసర్లు

హైద్రాబాద్, మే 11

1960 ఓటర్ల జాబితాలరిజిస్ట్రేషను నియమావళి 23వ నిబంధనక్రింద రిజిస్ట్రేషను ఆఫీసరు నిర్ణయంపై అప్పీలు స్వీకరించే అధికారం ఎన్నికలసంఘం అప్పిలేట్ అధికారిగా నియమించిన ప్రభుత్వాధికారికి వుంటుంది. ఎన్నికల సంఘం అప్పిలేట్ అధికార్లుగా తమ రివెన్యూ ఆధిపత్యంలోవున్న శాసనసభ నియోజకవర్గాలకు ఆయా జిల్లా కలెక్టర్లను నియమించింది. ఐతే హైదరాబాదునగర పరిహద్దుల్లోవున్న నియోజకవర్గాలకు మాత్రం ఆఅధికారాన్ని హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనరుకు, సికింద్రాబాద్ డివిజను అడిషనల్ కమిషనరుకు అప్పగించింది.

క్యూబాపై తుదిదాడి

తాము సిద్ధమవుతున్నటుల రెవల్యూషనరీ కమిటీ అధ్యక్షుని ప్రకటన

న్యూయార్క్, మే 11

క్రితం నెల క్యూబాపై దాడిని పాల్గొనింపి విఫలమైన కాస్ట్రో వ్యతిరేకవర్గంవారు తుది పోరాటాన్ని ప్రారంభించుటకు ఆయత్తమవుతున్నారు. క్యూబా రెవల్యూషనరీ కమిషన్ అధ్యక్షులు చేసినప్రకటనలో సోవియట్ టాంకులు విమానాలవల్ల తాము జరిపినపోరాటం విఫలమైందని అన్నారు గత నెల జరిపిన ఈప్రయోగం విఫలమైనందున దీని అనుభవాల దృష్ట్యా తుది పోరాటానికి ఆయత్తం కాగలమని వీరు స్పష్టంచేశారు.

కులతత్వ నిర్మూలనకు మూలిక

"అంతర్వర్ణ వివాహం": పరివారక్ సమ్మేళన్ తీర్మానం

సికింద్రాబాద్, మే 11

సికింద్రాబాద్ ఆర్యసమాజ్ 60 వ వార్షిక సమావేశ సందర్భంగా నిన్న యిచట పరివారక్ (కుటుంబ విషయాల) సమ్మేళనము శ్రీ డి. ఆర్. దాస్ అధ్యక్షతన జరిగింది. సమ్మేళనం చేసిన ఒక తీర్మానంలో హిందువులు అంతర్వర్ణ వివాహాలు చేసుకోవాలని సూచించబడింది. అందువల్ల దేశములోని కులతత్వం నశిస్తుందని అభిప్రాయం వెలిబుచ్చబడింది.

హిందువులు తమ పిల్లల జీవితాలను వేదసూత్రాల కనుగుణంగా రూపొందించాలని, మరో తీర్మానము చేయబడింది.

అసభ్యకర సినిమా పోస్టర్లను, సినిమాలను, పాటలను ప్రభుత్వము నిషేధించాలని యింకో తీర్మానంలో కోరబడింది.

వరకట్న నిషేధబిల్లు

ఆమోదమునకు వరకట్న నిషేధ సంఘం సంతృప్తి

హైద్రాబాద్, మే 11

పార్లమెంటుఉభయసభల సంయుక్త సమావేశంలో వరకట్న నిషేధబిల్లును ఆమోదించినందుకు ఆంధ్రప్రదేశ్ వరకట్న నిషేధ సంఘం ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూను, లోకసభ స్పీకర్ శ్రీఅనంతశయనం అయ్యంగార్‌ను, రాజ్యసభాధ్యక్షులు డా॥ ఎస్. రాధాకృష్ణన్‌ను అభినందిస్తూ టెలిగ్రాంలు అంపింది.

తోపులబట్టిలో దొంగసారా వ్యాపారం

హైద్రాబాద్, మే 11

తోపులబట్టి బస్తీలో దిన దినము దొంగసారా వ్యాపారము పెరుగుతున్నది. కొందరు తప్పతాగి బస్తీ ప్రజలను, రోడ్డున పోయే స్త్రీ పురుషులపైనను దౌర్జన్యానికి పూనుకుంటున్నారు. బస్తీలో ఆంజనేయ దేవాలయమునకు వచ్చే ప్రజలమీద తాగుబోతులు నోటికి వచ్చినట్లు అసభ్యమైన బూతుమాటలు అంటూ వుంటారు యీదొంగసారా వ్యాపారాన్ని ముగ్గురు స్త్రీలు, ఇద్దరు పురుషులు బహిరంగముగా సాగించుచున్నారు. (ఒ. వి.)

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జూడికేచర్
హైద్రాబాదులో
ఒరిజినల్ జూరిస్‌డిక్షన్
1960 చట్టము 65 చే సవరింపబడిన 1956 కంపెనీల చట్టము విషయములో
మరియు
నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ హైద్రాబాద్ విషయములోను
కంపెనీ పిటిషన్ నెం. 2 ఆఫ్ 1961
నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్, హైద్రాబాదు పిటిషనర్

నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్., హైద్రాబాద్ చే 1-5-1961 తేదీన సమర్పించబడిన అసోసియేషన్ మెమొరాండం యొక్క మార్పును గాయ పరచుటకు 1956 కంపెనీల చట్టపు 17 వ సెక్షన్ ప్రకారము పిటిషన్.

ఈ పిటిషన్ 16-6-1961 న కంపెనీ జడ్జి సమక్షమున విచారణ జరుపుటకు నిశ్చయించనైనది. పై పిటిషన్‌ను బలపరచుట లేక వ్యతిరేకించ దలచినట్టి వ్యక్తులు తమ సంతకముతోకాని లేక అడ్వొకేట్ సంతకము అడ్రసుతో వారి ఉద్దేశ్యముల తెలుపు నోటీసును పిటిషనర్ అడ్వొకేట్లకు పిటిషన్ విచారణ తేదీకి రెండు రోజుల ముందుగా అందునట్లు పంపించవలెను. పిటిషన్‌ను వ్యతిరేకించేవారు వ్యతిరేకించుటకు తగిన ఆధారములులేక తన అఫిడవిట్ కాపీని నోటీసువెంట జతపరచి పంపవలెను. పిటిషన్ కాపీ కోరదలచేయెడల అట్టివారికి నిర్ణయించబడిన రుసుము చెల్లించి దిగువ సంతకం చేసినవారినుండి పొందవచ్చును.

జారీ చేయబడిన తేది 9-5-1961.

(సం) ఎ. భుజంగరావు అండ్ ఆర్. రామలింగారెడ్డి
మరియు
ఆర్. గోపాల్‌రావు
పిటిషనర్ తరపు అడ్వొకేట్లు.

11-6-841, రెడ్‌హిల్స్, P. O. బైర్రాబాద్, హైద్రాబాద్-ద.

డి. సుబ్బారావు,
సబ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ (ఎ. డి.), వెకేషన్ ఆఫీసర్.

నిత్యము ప్రఖ్యాతినొందుచున్నవి
అజంతా సైకిళ్ళు
గట్టిదనము, అందమునకు, మన్నికకు సరసమైన ధరలకు
అనేక నమూనాలలో మీ అభిరుచికి తగినవాటిని ఎన్నుకోండి.
బి. కిషన్‌లాల్ సైకిల్ ఇండస్ట్రీస్
ఆఫీసు: ఉస్మాన్‌గంజ్ హైద్రాబాద్ ఫోన్: 4868 (ఆం-ప్ర)
ఫ్యాక్టరీ: మోసాగోడ్ నిజామాబాద్ ఫోన్: 177 (ఆం-ప్ర)
A. A.

1961 సం॥ మే 14 వ తేది (ఆదివారం) సా॥ 4-30 గం॥
బ్రహ్మాండమైన వేలం
నవీన పద్ధతులలో నిర్మింపబడినటువంటి నెం. 5-9-19 రు గల ఒక బంగళా సైఫాబాద్‌లో సెక్రటేరియట్ గేటుకు యెదురుగా ఉన్నది విస్తీర్ణము సుమారు 4600 చ. గ. ప్రస్తుతము ప్రాగాటూల్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌వారు అద్దె చెల్లించుచూ అందులో ఉంటూ ఉన్నారు. వీరు మే 31 న ఖాళీచేయుదురు. మెయిన్ రోడ్డు మీద ప్రహరీగోడ నానుకొని రెండు అంతస్తుల షోరూమ్స్ కొరకు ఫౌండేషన్ వేయబడినది. ఇరతవరకు రు. 30,000/- ఖర్చుపెట్టబడినది.
సంప్రదించండి :-
ది రాయల్ ఆక్షనీర్స్ (రిజిస్టర్డ్)
సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్, సుల్తాన్‌బజార్, హైద్రాబాద్. ఫోన్ 4544.
(A. A)

4 రోజుల బ్రహ్మాండమైన వేలం అమ్మకం
దివాన్ దేవిడీ సిటీ ప్యాలెస్‌లో 1961 మే 19, 20, 21, 22 తేదీలు, శుక్ర, శని, ఆది, సోమవారములలో కీర్తిశేషులైన నవాబ్ సాలార్ జంగ్ బహాద్దుర్ చే సేకరించబడిన వస్తువుల వేలం జరుపబడును.
టేబుల్స్, ఫ్రెంచి కట్ గ్లాస్, చాందిలిరేలు, రజతపాత్రలు, పూర్వపు వైనా ఇప్తంబల్ వాసెస్, ఇంగ్లీషు క్రాకరీ, కట్లరీ, కట్ గ్లాస్ మరియు గ్లాస్ వేర్, ఇ. పి. వేర్, పాలరాయి, కంచు విగ్రహములు, పూర్వపు కాంటన్ చైనా డిన్నర్ సెట్లు, పూర్వపు ఇండియా ప్రాస్ విగ్రహములు, ఇంగ్లీషు క్యూరియోస్, ఫ్రెంచి, ఇండియా ఉన్నతస్థాయి ఫర్నిచర్ మరియు వేలాది విలువైన అలంకరణ సామాగ్రి గలదు.
అన్ని వివరించుట కష్టసాధ్యము కాన మీరు స్వయముగావచ్చి 1961 మే 17, 18 తేదీలలో తనిఖీ చేసుకోవచ్చు.
జె. మూసా అండ్ సన్స్
ప్రఖ్యాత ప్రభుత్వ పబ్లిక్ ఆక్షనీర్స్
దివాన్ దేవిడి; హైద్రాబాద్ (ఆం-ప్ర)
రెసిడెన్స్: 4849 ఫోన్ ఆఫీస్: 5111

హిందీ చిత్రములలో ఉత్తమబహుమతి పొందిన మహత్తర చిత్రము
ఇప్పుడు 8000 అడుగుల అదనపు రీల్స్ చూపబడుచున్నవి.
శ్రావ్యమైన పాటలనిని ఆనందించండి !
"ఐ ఇషక్ యే దునియా వాలే బేకార్ కి బాతే కర్తే హై"
విజయవంతమైన 41 వ వారం!
కె. ఆసిఫ్ మొగల్-ఎ-ఆజం

ప్యాలెస్ హైద్రాబాదు.
ప్రతిరోజు 3 ఆటలు: 1-45, 5-45 మరియు 9-30 గం॥
మరియు జిల్లా ముఖ్య కేంద్రములలో నడుచుచున్నది.
(Bal ar) —తెమిసి విడుదల.

8 వ సంయుక్త వారము!
ప్రసాద్ ప్రొడక్షన్స్: ససురాల్

తా: రాజేంద్రకుమార్, సరోజాదేవి, మహమూద్, లలితాపవార్, అన్వర్ హుస్సేన్, సుభాషోలె, జయశ్రీ గాడ్‌కర్, ధుమల్.
రాయల్ హైద్రాబాద్ | ప్యారడైజ్ సికింద్రాబాద్
ఆటలు: 3-00, 6-15 మరియు 9-30,
3 వ వారం! రమేష్ టాకీస్-నిజామాబాద్ | 2 వ వారం! రీగల్-లాతూర్.
(Trupix) —ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

14 వ సంయుక్త వారము!
ప్రసాద్ ఆర్టు పిక్చర్సు వారి

భార్యాభర్తలు
కమల్ హైద్రాబాద్ | రాజేశ్వర్ సికింద్రాబాద్
మరియు శ్రీనివాస్ వరంగల్.

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 —నవయుగ.

4 వ సంయుక్త వారం!
హృదయములను రంజింపజేసే ఉత్తమ కథావస్తువు.
మరుపురాని సంగీతము, పాటలతో ఆనందింపచేయు చిత్రం.
డి. వి. ఎస్. వారి
పెండ్లిపిలుపు
(తెలుగు)
ఎన్. టి. రామారావు, దేవిక, రేలంగి, గిరిజ, కన్నాంబ, సి. ఎస్. ఆర్, సూర్యకాంతం, కె. వి. ఎస్. శర్మ, హేమలత, నాగయ్య, పేకేటి.
అశోక్ హైద్రాబాద్. | చిత్రాలక్ష్మి సికింద్రాబాద్. వరంగల్.
నేడు 3 ఆటలు: 2-30, 6-0, 9-30
ముందుగా మీ సీట్లు బుక్ చేసుకోండి!

—పూర్ణా రిలీజ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

పి.డబ్ల్యు.డి. కంట్రాక్టర్ల వద్దనుండియు మరియు ప్రసిద్ధమయిన ఫరములనుండి ఈ దిగువ ఉదాహరించబడిన పనులకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును.

వ నెం.	పని పేరు	కంట్రాక్టు మొత్తం	బయానా సొమ్ము మొత్తం	టెండరు ఫారం ఖరీదు	కంట్రాక్టు విధము	పనిపూర్తి చేయవలసిన కాలము
	హైదరాబాదు మలక్‌పేట వద్ద ప్రభుత్వపు నివాసస్థలపు రెండంతస్థుల క్వార్టర్లు 4వ పద్దుక్రింది ఈక్రింది గ్రూపులు నిర్మించుటకు.					
1)	గ్రూపు (ఎ) "బి" టైపు క్వార్టర్లు 24.	2,55,00	7,900/-	16-32	పీస్‌వర్కు కె 2	పది నెలలు
2)	గ్రూపు (బి) "బి" టైపు క్వార్టర్లు 24.	2,55,000	7,900/-	16-32	,,	,,
3)	గ్రూపు (సి) "సి" టైపు క్వార్టర్లు 28.	2,02,300	5050/-	13-26	,,	,,
4)	గ్రూపు (డి) "సి" టైపు క్వార్టర్లు 28.	2,02,300	50,50/-	13-26	,,	,,
5)	గ్రూపు (ఇ) "సి" టైపు క్వార్టర్లు 28.	2,02,300	50,50/-	13-26	,,	,,
6)	గ్రూపు (ఎఫ్) "డి" టైపు క్వార్టర్లు 50.	2,07000	518/-	14-28	,,	,,

1) ఈ దిగువ సంతకంచేసిన అధికారిచే టెండరుఫారములు ది. 9-6-1961 న 3-30 గం॥ వరకు తీసుకొనబడును అదేరోజు సా. 4 గం॥ లకు టెండరు ఫారములు తెరువబడును.

2) ది. 24-5-1961 నుంచి 3-6-1961 వరకు ఆఫీసు పనిచేయుకాలమందు టెండరు ఫారములు పైన ఉదాహరించిన గ్రూపులకు, పైన పేర్కొన్న ఖరీదుకు అమ్మబడును.

3) అగ్రిమెంటు బాండుపై సంతకంచేసిన తారీఖునుండి పైపనులు ప్రతిగ్రూపు ఎదుట ఉదహరించిన నిర్ణీత కాలములో పూర్తి చేయవలయును. అగ్రిమెంటు బాండుపై సంతకముచేసిన తారీఖు మార్కుఅవుటు యిచ్చిన తేదిగా గమనించబడును.

4) అడ్వాయపు పన్ను క్లియరెన్సు సర్టిఫికెట్టు చూపగల కంట్రాక్టర్లు మాత్రమే టెండరు దాఖలు చేయ వర్హులు.

5) పైపని యం. డి. యస్. యస్. పద్ధతిని అనుసరించి జరుగవలయును.

సం॥ టి. వీర్నాథరాయి,
సూపరింటెండింగు యింజనీరు హెడ్ క్వార్టర్సు సర్కిల్ హైద్రాబాదు.

నేడే 2-30 నుండి గొప్ప విడుదల!

భారతీయ పురాణములనుండి గైకొనబడిన మహత్తర పౌరాణిక చిత్రము.
భారతీయ స్త్రీ భక్తి విశ్వాసముల చిత్రించినభక్తి రస గాథ.
ప్రతిరోజు చూచి ఆనందించవలసిన ఉత్తమ చిత్రము.

శ్రీ కాంత్ ప్రొడక్షన్సు వారి:

సతీ సులోచన

(ఇంద్రజిత్)



దర్శకత్వం: ఎస్. రజనీకాంత్ బి.ఎ
సంగీతం: టి. వి. రాజు.

తా: అంజలీదేవి, ఎన్. టి. రామారావు, రంగారావు, రమణారెడ్డి, రమణాచలం, సంధ్య.

సాగర్ అలంకార్ & రామా
హైద్రాబాద్ సికింద్రాబాద్ వరంగల్
ఆటలు:- 2-30, 6-00, 9-30.
సాగర్‌లో మొదటి వారమంతా ప్రత్యేక మ్యాటినీలు.
(Trupix) —విజయ విడుదల.

6వ సంయుక్త వారము!

పి. కె. ఫిలిమ్స్ వారి:

మిష్టి మెసోనా

దిలీప్‌కుమార్, బి. లాసిన్హా, నాజిర్ హుసేన్, మనోరమ.

లిబర్టీ మనోహర్ ప్రకాష్
ఎమిర్ బాగ్. సికింద్రాబాద్. మంగళ్ హాట్.
శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥
—శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్.

మెసర్స్ కల్వసూర్యనారాయణ
మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, మే 11
(క్వింటల్ ధరలు)

వానకరాంబు	58-00 61-00
గర్కులు	52-00 54-00
పాలకుర్కులు	58-00 60-00
24 నంబర్లు	63-00 64-50
ఒంగారుతీగెలు	64-00 70-00
గుజ్జులు	59 00 62-00
గొట్టెలియ్యం	49-00 51-50
కుసుమలియ్యం	60-00 61-00
దొడ్డియ్యం	53-00 55-00
నెంబర్లు	56-00 60-50
పాంబర్లు	65-00 68-00
కొత్త పాంబర్లు	65-00 70-00
మాకులు	29-00 39-50
వరంగల్ సాం. పా॥	74-00 74.50
బన్సి గోసుమలు	53-00 54-00
శర్బతి గోధుమలు	49-00 53-00
కుస్మలు	49-00 53-00
కందులు పెద్దవి	42-00 44-30
కందులు చిన్నవి	39-00 41-20
మిమములు	52-00 56-50
పెసగలు	45.00 46.50
తెల్లం కొ॥	28-00 35-00
పెసళ్ళు కొ॥	52-00 56-00
తె. జొన్నలు	36-00 39-00
ప. జొన్నలు	32-00 34-00
మిరపకాయలు	110-00 200-00
పసుపు	85-00 98-00
ఉల్లిగడ్డ కొ॥	11-00 14-50
చింతపండు కొ॥	65-00 90-00
నల్ల పులువలు	32-00 32-50
తెల్లనువ్వులు	150-00 162-00
పద్దలు	
పెద్ద కందిపప్పు	56-00 57-00
చిన్న కందిపప్పు	53-00 54-00
పెసరపప్పు	54-00 57-00
పెసరపప్పు	72-00 76-00
మినుపపప్పు	70-00 73-00
అముదాలు	66-00 67-50
లంకపిండి	43-00 44-50
ఇలాతిదాన చి॥ 18	83-00 90-00
యెర్ర నువ్వులు	108-00 113-00
అల్లం	60-00 71-00
యెల్లిగడ్డ	50-00 65-00
వల్కునూనె	21-87 22-00
ధనియాలు	86-00 94-00
ఆలుగడ్డ	

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించుము గిట్టిన నరుకులు పంపవచ్చును తెప్పించుకోవచ్చును.

క్షయ రోగుల బైఠాయింపు సమ్మె

త్రివేణ్ద్రమ్, మే 11

పులాయవారకోటలోని టి. బి. ఆసుపత్రిలో తమకు ప్రవేశ మిప్పించాలని కోరుతూ నేటి ఉదయము 16 గురు టి. బి. పేషెంట్లు బైఠాయింపు సమ్మె ప్రారంభించారు.

వీరు రేపటి నుండి పికెటింగ్ చేయగలమని కూడా బెదరిస్తున్నారు.

దేవరకొండ తాలూకా గ్రామాధికారుల తీర్మానాలు

దేవరకొండ, మే 11

దేవరకొండ తాలూకా గ్రామాధికారులు యీమధ్యసమావేశమై వారసత్వ విషయంలో సుప్రీంకోర్టు తీర్మానముపై కేంద్రసంఘముచే యివ్వబడు ఆదేశాల నమలుపరచాలని, తాలూకా కేంద్రంలో జమాబంది లెక్కల నమయాన వ్యయప్రయాసలకు గురియగు గ్రామాధికారులకు గతమూడుసంవత్సరాలభృతులనిప్పించాలనితీర్మానములు చేయబడినవి. 3 సంవత్సరాల జీవన భృతుల రాబట్టుటకు త్రియుతులు వి. నారాయణరావు, వి. వెంకటేశ్వరరావు, పేర్వాలనారాయణరెడ్డి, పల్లా నారాయణరెడ్డి, ఎస్. కిషన్ రావు గారలతో ఒక కమిటి యేర్పాటు చేయబడింది. అసలుదారు, గుమాస్తా అను భేదభావాలు లేకుండా తమ కోర్కెలను నెరవేర్చుకొనుటకు గ్రామాధికారులుసమష్టిగాకృషిచేయాలని కూడ యీ సమావేశంలో తీర్మానించనైనది. గ్రామాధికారుల తమ భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించుకొనుటకు 16 వ తేదినాడు యిచట సమావేశ మగుచున్నారు.

సదాశివపేట సమితికిచెందిన 44 గురు ఆంధ్రపర్యటనకై ప్రయాణం

సదాశివపేట, మే 11

సదాశివపేట పంచాయత్ సమితికి చెందిన 44 గురు వ్యక్తులతో కూడిన ఒక బృందం వివిధ ఆంధ్రప్రాంతాలందలి వ్యవసాయమూ వివిధ అభివృద్ధి పనులను తిలకించుటకై నేడు బయలు దేరి వెళ్ళారు. వీరు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను పర్యటించి మే 22 న తిరిగి రాగలరు.

పైలట్ పాలసరఫరా పథకం

నేనని మూలముగా పాలు తగినంతగా లభ్యం కానందువల్ల వాడకం చార్లకు కోటా మొత్తం సప్లయి చేయలేక పోతున్నామని పాలసరఫరా పరిస్థితి మెరుగయ్యేంతవరకు తక్కువ కోటా యివ్వబడుతుందని ప్రజలు పూర్తిగా సహకరించ వలసిందిగా హైద్రాబాదు పాలసరఫరా పథకం ప్రత్యేకాధికారి విజ్ఞప్తిచేస్తున్నారు.

విద్యుచ్ఛక్తిశాఖ కార్మికుల సమ్మె

పవర్ హౌజుల దగ్గర, అత్యవసర ప్రేషన్లలో పనిలోనున్న విద్యుచ్ఛక్తి కార్మికులుతప్ప మిగతా వారందరు నేడు హాజరీయిచ్చి పనినుండి విరమించుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలన్నిటికీ నేడు సెలవుప్రకటించి తమకు యివ్వనందున నిరసనగా కార్మికులు యీచర్యకు దిగారు.

ఆర్.టి.సి. కాలనీలో టాగూర్ శతజయంత్యుత్సవం

ఆర్.టి.సి. కాలనీ సంక్షేమ కమిటి ఆధ్వర్యమున గ్రంథాలయావరణలో టాగూర్ శతజయంతి ఉత్సవము జరుపబడింది. శీమక్దూమ్ మొహినొద్దీన్ టాగూర్ ఆచిత్రపటాన్ని విష్కరించారు. టాగూర్ జీవితాన్ని, ఆతని రచనలనుగూర్చి అంత కుక్షితము శ్రీ మక్దూం మొహినొద్దీన్, డాక్టర్ దివాకర్ల వెంకటావధాని ఉపన్యసించారు జాతీయగీతాలాపనతో ఉత్సవం ముగిసింది,

---

డా॥ కొత్తపల్లి వీరభద్రరావు రచించిన "తెలుగు సాహిత్యం పయి ఇంగ్లీషు ప్రభావం" అను గ్రంథాన్ని రాష్ట్ర సాహిత్య అకాడమీ అధ్యక్షులు డా॥ బెజవాడ గోపాలరెడ్డి 13వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఆంధ్రసారస్వత పరిషత్తు ఆవరణలో జరిగే సభలో ఆవిష్కరిస్తారు. విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు అధ్యక్షత వహిస్తారు.

బాంబేనుండి దక్షిణ భారతమునకు వేసంగి సెలవుల ప్రయాణీకుల రద్దీతగ్గించుటకు సెంట్రల్ రైల్వే ఏర్పాట్లు

బాంబేనుండి దక్షిణ భారతమునకు వేసంగి సెలవుల ప్రయాణీకుల రద్దీ తగ్గించుటకు బాంబే వి. టి. నుండి కొచ్చిన్ హార్బర్ టెర్మినస్‌కు సెలవుల ప్రత్యేక రైళ్ళు నడుపుటకు సెంట్రల్ రైల్వే ఏర్పాట్లు జరిపింది. బాంబే వి. టి. నుండి కొచ్చిన్ హార్బర్ టెర్మినస్‌కు 9 సెలవు ప్రత్యేక రైళ్ళు గలవు యివి 1961 మే 16, 18, 20, 22, 23, 25, 27, 29, 30 తేదీలలో నడుచును. ఈ రైళ్ళు బాంబే వి. టిలో ఉ॥ 10-05 కు బయలుదేరి 3వ రోజు ఉదయం 9-20 కి కొచ్చిన్ హార్బర్ టెర్మినస్‌కు చేరును.

తిరుగు ప్రయాణములో కొచ్చిన్ హార్బర్ నుండి బొంబాయి వి. టికి ప్రత్యేక రైళ్ళు 1961 మే, 17, 19, 21, 22, 24, 26, 27, 29, 31 తేదీలు మరియు జూన్ 2వ తేదీన వుండును. ఈ రైళ్ళు కొచ్చిన్ హార్బర్‌లో సాయంత్రము 19-05 గంటలకు బయలుదేరి 3వరోజు రాత్రి 20-35 గంటలకుబొంబాయి వి టికిచేరును.

కొచ్చిన్ హార్బర్ టెర్మినస్‌కు వెళ్ళే యీ ప్రత్యేక రైళ్ళలోగల కంపార్టుమెంట్లు కొచ్చిన్ వరకు మొదటి తరగతి 1. నిర్ణయించుటకు ఒక 3వ తరగతి, నాలుగు 3వ తరగతి బోగీలు, ప్రతి దానికి బొంబాయినుండి సికింద్రాబాదు ఉలవలోట్, మెంగళూరుకు ఒక 3వ తరగతి కంపార్టుమెంటు, మరియు పూనా నుండి కొచ్చిన్‌కు ఒక 3వ తరగతి కంపార్టుమెంట్ రిజర్వు చేయనట్టి పరిమితమైన స్థలము కూడా లభించును.

400 కిలో మీటర్లు అటుపైన ప్రయాణములకు సీట్లు, బర్తులు రిజర్వేషన్లు ప్రయాణము ప్రారంభించు తేదీ మినహాయించి 10 రోజులు అడ్వాన్సుగా బుక్‌చేసుకోవచ్చును.

మొదటి తరగతి రిజర్వేషనులు అప్పర్ క్లాస్ రిజర్వేషన్ కార్యాలయములోను 3 వ తరగతిసీట్లు, బర్తులు ఇందుకొరకు ప్రత్యేకముగా తెరువబడిన కౌంటర్ నెం 18 వద్దను చేసుకోవలెను.

ప్రత్యేక రైళ్ళ ప్రయాణమునకు మెయిల్, ఎక్స్‌ప్రెస్ ఛార్జీలు చేయబడును.

(మొదటి పేజీ తరువాయి)

బడలేదు. కాని భారతము వంటి ఉద్గ్రంథరచన కవసరమైన సంఘటనలున్నాయి. మన స్వాతంత్ర్యోదయ మహా చరిత్రను మనకు కన్నులకట్టినట్లుంచగల ఉద్గ్రంథం ఏదైనా మన కవసరము అని కూడా డా॥ రాధాకృష్ణ సూచించారు.

టాగూర్ ప్రబోధాన్ని అమలుపరచాల్సిందిగా ఆయన అభ్యర్థించారు.

రవీంద్రశత వార్షికోత్సవ సంఘ అధ్యక్షుడు ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య రవీంద్రుని విశ్వజనీనతను పేర్కొన్నారు.

సమావేశానికి కేంద్ర సాంఘిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ అధ్యక్షతవహించారు. (శ్రీ కబీర్ ప్రసంగం వేరుగా ఇవ్వబడింది- సం॥).

టాగూర్ పీఠం ఏర్పాటుకు ఉస్మానియా యూనివర్సిటీ అంగీకరించినట్లు ఉత్సవసంఘ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు సమావేశంలో ప్రకటించారు.

విశ్వభారతి విశ్వవిద్యాలయంలో చిత్రలేఖనం, సంగీతం, నృత్య కళల్లో శిక్షణ పొందగోరే వారికి రు. 180) విలువగల స్కాలర్ షిప్పు విద్యాల్పిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సుచేసినట్లుకూడా ఆయన తమ నివేదికలో తెలిపారు.

ఉత్సవసంఘసభ్యుడు విద్యామంత్రి

అంగోలా నుండి 60 వేల కాందిశీకులు

దిగువ కాంగోకువచ్చిపడటంతో క్లిష్టపరిణామాలు ఉత్పన్నమవుతున్న వైనం

లియోపాల్డు విల్లి, మే 11

అంగోలాలో కరువు కాటకాలు అంటువ్యాధులు వ్యాపిస్తాయన్న భయంతో దాదాపు అరువది వేల కాందిశీకులు దిగువ కాంగోకు చేరుకున్నారని లియోపాల్డు విల్లి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్ గాస్టన్ డియోమి

అగు శ్రీ ఎస్.బి.పి. పట్టాభి రామారావు ప్రసంగిస్తూ రవీంద్ర భారతి నిర్మాణానికయ్యే 16.4 లక్షలలో 2.5 లక్షలు కేంద్రం ఇచ్చినదన్నారు. ఉత్సవాల మొదటివారంలోనే థియేటర్‌కు ప్రారంభోత్సవం జరుపుకోగలుగుతున్న ప్రథమరాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఆయన ప్రస్తావించారు. ఉత్సవ సంఘ సభ్యుడు విద్యాశాఖ కార్యదర్శి అగు కె.పి ఎల్. గ్విన్ సందేశాలు చదివారు.

శ్రీ ఎల్.ఎన్. గుప్త ధన్యవాదాలర్పించారు.

పిమ్మట "చిత్రాంగద" నృత్య నాటకము ప్రదర్శింపబడింది.

పేర్కొన్నారు.

వీరు పశ్చిమ లియోపాల్డు విల్లి ప్రదేశాల ఈ మధ్యనే తిరిగి వచ్చారు. ఈ ప్రదేశాలకు వచ్చిన కాందిశీకులలో చాలా మంది వ్యాధిగ్రస్తులై నివాస సౌకర్యాలు లేకుండా ఉన్నారు. అసలే ఆర్థిక దుస్థితిలోఉన్న కాంగోకు కాందిశీకులు అధిక సంఖ్యలో వచ్చి బడుతుండటం గృహవసతి పోషణ ఆరోగ్య సమస్యల క్లిష్టతరంచేస్తున్నది. 120 మంది జనాభాగల ఒక గ్రామానికి 15 వందల మంది కాందిశీకులు వచ్చారు.

లియోపాల్డువిల్. మే 11

కటాంగా అధ్యక్షుడు మోసే షాంబేను లియోపాల్డువిల్‌కు చేర్చలేదని ఆతడు కాకిల్ హాట్ విల్ లోనే ఉన్నాడని లియోపాల్డువిల్ రక్షణాధికారి విక్టర్ డేకా నేడు తెలిపాడు.

కాకిల్ హాట్ విల్ లోనే ఉన్న షాంబేను సాయుధ సేనలు కావలా కాస్తున్నాయని ఆతనిని లియోపాల్డువిల్‌కు మార్చేవిషయంలో తొందరేమీ లేదని విక్టర్ అన్నాడు.

నేటివరకు పొగడబడుచున్నది

ఉత్తమ వినోదము.
—టైమ్స్ ఆఫ్ ఇండియా.
మానవత్వము నిరూపించు చిత్రము.
—ఇండియన్ ఎక్స్‌ప్రెస్.
ఇంపైన సంగీతము.
—హిందుస్తాన్ టైమ్స్.

ప్రశంసా పత్రము పొందిన చిత్రం

జిస్ దేశ్ మే గంగా బహతీ హై

సంగీతం: శంకర్ జైకిషన్.
తా॥ రాజ్‌కపూర్, పద్మిని, ప్రాణ్, కంచన్, లలితాపవార్.

24 వ వారము
దిల్‌షాద్- హైద్రాబాద్.
నేడు 3 ఆటలు: 2-30, 6-0, 9-30

ఆఖరి వారం!
మినర్వా- సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు: 2-30, 6-15, 9-30

12 వ వారము
ప్రకాష్ దీపక్
గుల్బర్గా లాతూర్.
లిబర్టీ నాందేడ్.

దిల్‌షాద్ విడుదల.

నేడే 3-15 నుండి ప్రారంభం

అద్భుత సాహస కృత్యములు, అసమాన ప్రేమైక కథావస్తువు.

అరబ్బీ వీరుడు

(తెలుగు)

రీగల్ - ఖైరాబాద్.

ఆటలు: 3-15, 6-30 : ము 9-30 గం॥

చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

విజయవంతమైన 9 వ వారం

జెమినీ వారి

ఘుంఘుట్

(హిందీ)

తా: వీనారాయ్, ఆసాపరేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగ, కన్హయలాల్, మినో ముంతాజ్.

బసంత్- హైద్రాబాద్
(కాచిగూడ బస్‌స్టాండ్ వద్ద)

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

(Bahar)

4 వ సంయుక్త వారం!

ప్రేక్షకుల తన్మయులచేయు ఉత్తమ వినోద చిత్రము.

యస్. ముఖర్జీ సమర్పించు:

హం హిందుస్తానీ

(ఈస్ట్‌మన్ కలర్ లో)

తా: సునిల్ దత్, ఆసాపరేఖ్, హెలెన్, జాయ్‌ముఖర్జీ, ముబారక్, లీలాచిట్నీస్, ఆగ, నూతన స్టార్ శ్యాంఛటర్జీ.

దీపక్ మహల్ అజంతా
హైద్రాబాద్ సికింద్రాబాద్
ప్రతి రోజు 3 ఆటలు: 3-00; 6-15; 9-30 గం॥
(Trupix) —చిత్రకళా పిక్చర్స్ రిలీజ్.

రా. బోవు శుక్రవారం నుండి ప్రారంభం!

ఉత్తమ పురుషుని మహత్తర గాథ!

కె. ఆర్. ఫిలిమ్స్ వారి

సపన్ సుహానే

తా: గీతాబాలి, బాల్‌రాజ్‌సహాని, కామినీకదమ్, కె. ఎన్. సింగ్, రామ్‌మోహన్, హెలెన్, భగవాన్.

దర్శకత్వం:- కిదార్ కపూర్. సంగీతం:- ఎస్. చౌదరి.

బహుమతిపొందిన రచయిత శ్రీ ముఖరంభర్మచే రచించబడినది.

ప్రభాత్ మినర్వా
హైద్రాబాద్ సికింద్రాబాద్.
(Trupix) —ద్వారకా పిక్చర్స్ రిలీజ్.

Edited Printed and published by N- Narotham Reddy M-A- for the Golkonda Publications Ltd at the Golkonda printing press Hyderabad A- p-